ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 సంచిక: 96 పేజీలు 12 వెల: 6.50

## యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ..

మోదీ, జిన్‌పింగ్, పుతిన్ గైర్హాజరు

యుద్ధాల నడుమ ఐరాస ఉన్నత స్థాయి సమావేశాలు

భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ శనివారం ప్రసంగం



2




2

## యూపీఐ ఛార్జీలు వద్దు..

కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar



## విచారణకు దానం పిటిషన్ స్వీకరించిన సుప్రీంకోర్టు

- పార్టీ ఫిరాయింపుల కేసులో దానంను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన దానం
- దానం పిటిషన్ బుధవారం విచారించనున్న సుప్రీంకోర్టు

2

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు సమ్మతించింది.

- న్యూఢిల్లీ (సింగిడి)




## అభ్యర్థులకు ఊరట

2

- సిలబస్ మార్పుపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన..
- పోటీ పరీక్షల సిలబస్‌పై వస్తున్న వదంతలకు టీజీపీఎస్సీ తెర
- ఎలాంటి సిలబస్ కమిటీని ఏర్పాటు చేయలేదని వెల్లడి

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక స్పష్టతనిచ్చింది. పోటీ పరీక్షల సిలబస్‌లో మార్పులు చేస్తారంటూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వదంతులకు కమిషన్ తెరదించింది. సిలబస్ మార్పుపై అభ్యర్థుల నెలకొన్న ఆందోళనలు, వారి నుంచి వెల్లువెత్తుతున్న వినతుల నేపథ్యంలో టీజీపీఎస్సీ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

# ఇదిన్నారుళ్లా..

## ఏడు రోజుల అసెంబ్లీ 'లాండ్స్' షో | సర్వే నెంబర్లతో ఆరోపణలు

తెలంగాణ అసెంబ్లీ.. ప్రజా సమస్యలపై చర్చించి.. ప్రభుత్వాన్ని నిలదీసి.. పరిష్కారాలు చూపించాల్సిన వేదిక. కానీ ఈసారి ఏడు రోజుల సమావేశాల్లో భూముల లెక్కలు.. సర్వే నంబర్లు.. ఎకరాల వివరాలు.. కోట్ల రూపాయల ఆరోపణలు.. కుటుంబ ఆస్తుల ప్రస్తావనలే హైలైట్‌గా మారాయి.

- హైదరాబాద్ బ్యూరో - సింగిడి

- ఎవరికెన్నెకరాలు..?
- కౌంటర్‌కు మరో ఎన్‌కౌంటర్
- ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత లెక్కలే హైలైట్
- ప్రబ్లిక్‌కు పొలిటికల్ ఎంటర్‌టైన్‌మెంట్

### 439 ఎకరాల లెక్క..

కేసీఆర్ కుటుంబం, బంధువులకు సంబంధించిన భూములపై సీఎం రేవంత్‌రెడ్డి సభలో లెక్కలు వెల్లడించారు. ఆయన లెక్క ప్రకారం.. 9 జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో 439.30 ఎకరాలు వారికి ఉన్నట్లు తెలిపారు. ఇందులో కేసీఆర్ కుటుంబానికి 67.5 ఎకరాలు.. కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు.. హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు.. కవిత కుటుంబానికి 37.26 ఎకరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

### 2,447 నుంచి 388 ఎకరాల వరకు..

ఎర్రవల్లి ఫామ్‌హౌస్ అంశంలో 2,447 ఎకరాల పాత సర్వే రికార్డు.. అందులో 295 ఎకరాల సరిహద్దు వివాదం వంటి వివరాలు సభలో ప్రస్తావనకు వచ్చాయి. మరోవైపు సర్వే నంబర్ 325లో 388 ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని ప్రభుత్వం తెలిపింది. ఈ భూములపై ప్రభుత్వ వాదనకు.. అక్కడ సాగు చేస్తున్న రైతుల వాదనకు మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

### 700 ఎకరాల చర్చ..

సర్వే నంబర్ 325లోని 388 ఎకరాలతో పాటు.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ చుట్టూ మొత్తం సుమారు 700 ఎకరాల భూమి అంశం కూడా తెరపైకి వచ్చింది. ఇందులో ప్రభుత్వ భూమి ఉందన్న ఆరోపణలపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. అంటే.. 439.30 ఎకరాలు.. 2,447 ఎకరాల రికార్డు.. 295 ఎకరాల వివాదం.. 388 ఎకరాల సర్వే నంబర్.. 700 ఎకరాల చర్చ.. ఇలా సభలో నంబర్ల మీద నంబర్లు వినిపించాయి.



### రూ.లక్ష కోట్ల ఆరోపణ..

ఇక భూముల వ్యవహారం రూ.లక్ష కోట్ల ఆరోపణల వరకు వెళ్లింది. బీఆర్ఎస్ నాయకత్వం, వారి అనుచరులు, బంధువులు భూములు కూడబెట్టుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించగా.. కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా విచారణ జరపాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

### ఆరోపణలు కౌంటర్‌లు

దీంతో సభలో ఒక లెక్కకు మరో లెక్క.. ఒక ఆరోపణకు కౌంటర్.. దానికి మరో ప్రతివాదన అన్నట్టుగా చర్చ సాగింది. ప్రజలు మాత్రం తమ సమస్యలపై పరిష్కారాలు వస్తాయని ఆశిస్తే.. సభలో ఎవరి దగ్గర ఎంత భూమి ఉంది.. ఏ సర్వే నంబర్‌లో ఎంత విస్తీర్ణం ఉంది.. అన్నదే ప్రధాన చర్చగా మారింది.

### ప్రజలకు ఎంటర్‌టైన్‌మెంట్..

ఇక్కడే అసలు పాయింట్. మొత్తంగా ఏడు రోజుల అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలకు ఏం ఒరిగిందన్నది పక్కన పెడితే.. రాజకీయ ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రం పుష్కలంగా దొరికిందన్న భావన కనిపించింది. రోజుకో లెక్క.. కొత్త సర్వే నంబర్.. కొత్త ఆరోపణ.. వెంటనే కౌంటర్.. ఇలా అసెంబ్లీ చర్చలు రోజుకో ట్విస్ట్‌తో సాగే పొలిటికల్ షోలా మారాయన్న అభిప్రాయం వ్యక్తమైంది.

### చివరికి ఇదే..

భూముల లెక్కలు బయటపడ్డాయి.. ఆస్తుల లెక్కలు చర్చకు వచ్చాయి.. ఆరోపణలు, కౌంటర్లు జరిగాయి. కానీ ప్రజలకు కావాల్సింది మాత్రం తమ సమస్యలకు పరిష్కారం దొరకలేదు. సభలో భూముల లెక్కలు ఎన్నో బయటపడ్డాయి.. మరి ప్రజల సమస్యలకు పరిష్కారాల లెక్క ఎవరు చూడాలి... ఎవరు రావాలి..?



## బీచ్ సమీపంలో కొత్త సచివాలయం

- ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మాజీ సీఎం స్టాలిన్
- సచివాలయం పనిచేయడానికే తప్ప, సముద్రం చూడటానికి కాదని హితవు
- జీవనోపాధి దెబ్బతింటుందని మత్స్యకారుల ఆందోళన
- నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు

2

చెన్నైలోని పట్టినపాక్కం శ్రీనివాసపురంలో సముద్రానికి అభిముఖంగా కొత్త సచివాలయం నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

చెన్నై (సింగిడి)



## రామ మందిరంలో భారీ కుంభకోణం

- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు

2

అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో ఏకంగా 105 సార్లు విరాళాల అపహరణ జరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది.

- న్యూఢిల్లీ (సింగిడి)

## నిధులు ఇస్తున్నా.. పనుల్లో జాప్యం

### వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులపై సీఎం రేవంత్ సమీక్ష

2



వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. పనులు వేగంగా ఎందుకు జరగడం లేదని ఆరా తీశారు. నిధులు ఇస్తున్నా.. పనుల్లో జాప్యం చోటుచేసుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "వచ్చే 30 రోజుల్లో 24 గంటలపాటు పనులు జరగాలి. వర్క్ షెడ్యూల్ తయారు చేసుకుని ముందుకెళ్లాలి. సీఎంవో అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో సమీక్ష చేయాలి. ప్రత్యేక అధికారులను నియమించి పనులను పర్యవేక్షించాలి. ఇక నుంచి కలెక్టర్ ప్రతిరోజు ఆసుపత్రి పనుల పురోగతిపై దృష్టి సారించాలి. త్వరలో ఓపీ సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి" అని సీఎం ఆదేశించారు. అలాగే సనత్‌నగర్ టిమ్స్‌లో స్టాఫ్ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేయాలని.. వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. సనత్‌నగర్ టిమ్స్ నిర్వహణను ఏజెన్సీకి అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

## రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.

2

- హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

## టీచర్లు వర్సెస్ వైసీపీ

### విజయవాడలో 'శాప్' వద్ద ఉద్రిక్తత

2

- స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ నేతల దాడి యత్నం.. తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు ఫైర్
- తమ నియామకాలు పారదర్శకమని చెప్పేందుకు వచ్చిన టీచర్లు.. అక్రమాలంటూ వైసీపీ నిరసన

విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు దాడికి యత్నించారన్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని, అలాంటి చర్యలకు పాల్పడేవారి తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు.

- విజయవాడ, సెప్టెంబర్ 21 (సింగిడి)







## 22ఏ భూముల అంశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం

2

### స్వతంత్ర విచారణ చేపట్టాలని సీఎస్‌కు ఆదేశం

రాష్ట్రంలో ప్రకంపనలు పుట్టిస్తున్న 22ఏ (22A) భూముల నిషేధిత జాబితా వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సంచలన ఆదేశాలు జారీ చేసింది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

## తాతా మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు

### అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన కేసు

2

- అరెస్టు చేయవద్దంటూ నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన పోలీసులు
- కౌంటర్ దాఖలు చేయాలంటూ మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు



## 'సర్' పేరుతో వికృత చేష్టలు

### సీపీఐ నారాయణ

- అద్వానీ, జైశంకర్ వంటి ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేశారని విమర్శ
- వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడాన్ని కూడా పెద్ద సమస్యగా చూపుతున్నారని మండిపాటు

# యూపీఐ ఛార్జీలు వద్దు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (సింగిడి)



యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ఇతర అదనపు ఛార్జీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికే అత్యల్ప లాభాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఈ అదనపు భారం తమ మనుగడను దెబ్బతీస్తుందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏఐఎంఆర్ఏ లేఖ రాసింది. దేశవ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా చిన్న, మధ్య తరహా మొబైల్, ఎలక్ట్రానిక్స్ రిటైలర్లకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తాము కేవలం 0.75% నుంచి 1.5% నికర లాభాలతో వ్యాపారాలు సాగిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై 0.4% ఎండీఆర్ విధిస్తే అది నేరుగా తమ లాభాలను హరిస్తుందని పేర్కొంది. ఉదాహరణకు, నెలకు రూ. 10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు యూపీఐ లావాదేవీలు జరిపే రిటైలర్‌పై ప్రతి నెలా రూ.4,000 నుంచి రూ. 16,000 వరకు అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది. విక్రయాలు పడిపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడంతో మొబైల్ రిటైల్ రంగం ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉందని అసోసియేషన్ తెలిపింది. దీనికి తోడు స్మార్ట్‌ఫోన్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, 2025లో రూ. 10,000కు లభించిన ఎంట్రీ-లెవల్ స్మార్ట్‌ఫోన్ ధర ప్రస్తుతం రూ. 17,000కు చేరిందని, 2026 డిసెంబర్ నాటికి ఇది రూ. 20,000కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో చిన్న, మధ్య తరహా రిటైలర్లకు యూపీఐ ఎండీఆర్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని, తక్కువ ఖర్చుతో కూడిన డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను కొనసాగించాలని ఏఐఎంఆర్ఏ ప్రభుత్వాన్ని కోరింది. ఫీజుల నిర్మాణంపై నిర్ణయం తీసుకునే ముందు వాణిజ్య సంఘాలతో సంప్రదింపులు జరపాలని విజ్ఞప్తి చేసింది.



## రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## బీచ్ సమీపంలో కొత్త సచివాలయం

ప్రభుత్వం తన ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోకపోతే, మత్స్యకార సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ప్రజలు, మత్స్యకారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తోందని స్టాలిన్ విమర్శించారు. "సచివాలయం అనేది పాలన సాగించడానికి ఉండాలి తప్ప, ముఖ్యమంత్రి సముద్రపు అందాలను వీక్షిస్తూ కూర్చోవడానికి కాదు" అని ఆయన చురకలంటించారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసి, వారి ఆవాసాలను నాశనం చేస్తూ సచివాలయాన్ని నిర్మించాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. కొత్త సచివాలయ నిర్మాణ ఉత్తర్వులను తక్షణమే రద్దు చేసి, సదరు ప్రాంతంలోని మత్స్యకారులకు పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ముల్లికుప్పం, శ్రీనివాసపురం, ముల్లిమానగర్, రాజీవ్ గాంధీ నగర్‌లతో పాటు పలు మత్స్యకార గ్రామాల ప్రజలు ఇప్పటికే ఆందోళన బాట పట్టారు. ఈ నిర్మాణం వల్ల తమ జీవనోపాధి దెబ్బతినడమే కాకుండా, భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అభ్యర్థులకు ఊరట



సిలబస్ సమీక్ష కోసం ప్రస్తుతానికి ఎలాంటి కమిటీని ఏర్పాటు చేయలేదని టీజీపీఎస్సీ కార్యదర్శి స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల సిలబస్‌లో ఏవైనా భారీ మార్పులు చేపట్టాల్సి వస్తే, ఆ విషయాన్ని కనీసం ఏడాది ముందే అభ్యర్థులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా అభ్యర్థులు మారిన సిలబస్‌కు అనుగుణంగా సిద్ధమవడానికి తగిన సమయం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఏవైనా స్వల్ప మార్పులు లేదా చేర్పులు అవసరమైతే, ఆ వివరాలను సంబంధిత ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌తో పాటే వెల్లడిస్తామని వివరించారు. సిలబస్ మార్పుపై అభ్యర్థులు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. కమిషన్ ఇచ్చిన ఈ స్పష్టతతో లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఊరట లభించినట్లయింది.

## రామ మందిరంలో భారీ కుంభకోణం

ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టుకు సిట్ తన నివేదికను సమర్పించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసుకు సంబంధించిన సిట్ నివేదికలోని కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా విరాళాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా రశీదులు జారీ చేసి, ఆ నగదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) లాకర్‌లో భద్రపరుస్తారు. అయితే, ఈ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం దర్యాప్తు తుది దశకు చేరుకుందని, సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉందని మెహతా కోర్టుకు వివరించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామ్ శంకర్ యాదవ్ ఉన్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో రామ్ మందిర్ ట్రస్టులో కీలక మార్పులు చేశారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలు తప్పుకున్న అనంతరం, ఆలయ పరిపాలన కోసం సీఈఓ నేతృత్వంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నూతన సీఈఓగా నియమించారు. కాగా, సిట్ నివేదిక ప్రతిని తమకు అందజేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

## యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ..



ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో తీవ్రమైన యుద్ధాలు, ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ వార్షిక ఉన్నత స్థాయి సమావేశాలు ఈ వారం ప్రారంభం కానున్నాయి. ఈ కీలక భేటీకి 140 మంది ప్రపంచ నేతలు, మరో 53 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో సంక్షోభం, సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధం వంటి అంశాలు ఈ సమావేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.
రేపు ఈ సమావేశాలు ప్రారంభం కానుండగా, సంప్రదాయం ప్రకారం బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా తొలి ప్రసంగం చేయనున్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రసంగిస్తారు. అయితే, ఈసారి సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ముగ్గురు కీలక నేతలు గైర్హాజరవుతున్నారు. భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ శనివారం సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
'విశ్వాసాన్ని పునరుద్ధరించడం, పరివర్తనను నిర్వహించడం: అందరి కోసం పనిచేసే ఐరాస' అనే థీమ్‌తో ఈ ఏడాది సమావేశాలు జరగనున్నాయి. వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, ప్రపంచ ఆకలి, పేదరికం వంటి శాశ్వత సమస్యలతో పాటు ఈసారి కృత్రిమ మేధ (ఏఐ)తో ముంచుకొస్తున్న ప్రమాదాలపై కూడా ప్రధానంగా చర్చించనున్నారు.
ఐరాస సర్వప్రతినిధి సభ అధ్యక్షుడిగా ఎన్నికైన బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రెహమాన్ ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.
ప్రధాన సభలో నేతల ప్రసంగాలు లాంఛనప్రాయంగా సాగినా, అసలైన చర్చలు, దౌత్యపరమైన మంతనాలు మాత్రం తెరవెనుకే జరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. గత ఏడాది ఇలాంటి సమావేశాల సందర్భంగానే అమెరికా, కొన్ని ముస్లిం దేశాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా గాజా శాంతి ప్రణాళిక రూపుదిద్దుకుందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయంలో ఐరాసను విమర్శించే ట్రంప్ కూడా ఏకీభవించడం గమనార్హం.
ఈ సమావేశాల్లో కొన్ని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రసంగం చేసిన మరుసటి రోజే, ఆ దేశ ప్రత్యర్థి అయిన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రసంగించనుండటం ఉత్కంఠ రేపుతోంది.
మరోవైపు గాజాలో తమ చర్యలను సమర్థించుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గురువారం ప్రసంగించనుండగా, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌కు అమెరికా వీసా నిరాకరించడం వివాదాస్పదంగా మారింది.

### 22ఏ భూముల అంశంలో
## జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం



22ఏ జాబితాలో అమాయక ప్రజల ఆస్తులను చేర్చడంపై తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును NHRC స్పష్టంగా ఆదేశించింది.

**న్యాయవాది ఫిర్యాదుతో..**
రాష్ట్రంలో రెవెన్యూ అధికారులు, ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఈ నెల 14న జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎలాంటి సరైన నిబంధనలు పాటించకుండా అమాయక ప్రజల ఆస్తులను 22ఏ నిషేధిత జాబితాలో చేరుస్తోందని, దీంతో భూములున్న యజమానులు తీవ్రమైన మానసిక క్షోభకు, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**మానవ హక్కుల ఉల్లంఘనేనని NHRC కామెంట్..**
ఈ ఫిర్యాదును అత్యంత సీరియస్‌గా పరిగణించిన ఎన్‌హెచ్ఆర్సీ కీలక వ్యాఖ్యలు చేసింది. సామాన్య, అమాయక ప్రజల సొంత భూములను ఎలాంటి తగిన ఆధారాలు లేకుండా నిషేధిత జాబితాలో ఉంచడం వారి ప్రాథమిక మానవ హక్కులకు భంగం కలిగించడమేనని కమిషన్ పేర్కొన్నాది. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిర్ణయంపై సమగ్రంగా స్వతంత్ర విచారణ జరపాలని, బాధితులకు సత్వరమే ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించింది.

### తెలంగాణలో మాజీ మావోయిస్టుల
## కొత్త రాజకీయ పార్టీ

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

తెలంగాణ దశాబ్దాల సామాజిక, రాజకీయ ఆకాంక్షలకు, ఉద్యమ భావజాలానికి ప్రాతిపదికగా రాష్ట్ర రాజకీయ యవనికపై త్వరలోనే నూతన పార్టీ ఆవిర్భవించేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. దాదాపు ఐదు దశాబ్దాలుగా విప్లవోద్యమాల్లో చురుగ్గా పనిచేసి, తదనంతరం సామాన్య జీవితంలోకి అడుగుపెట్టిన మాజీ మావోయిస్టులే ప్రధాన చోదకశక్తిగా 'జన తెలంగాణ పార్టీ' రూపుదిద్దుకుంటోంది. కా పాపిరెడ్డి (లచ్చన్న), అడ్వొకేట్ బల్ల రవీంద్రనాథ్, గురిజాల రవీందర్‌రావులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యుదయవాదులు, పౌరహక్కుల ఉద్యమకారులు ఇందులో కీలక పాత్ర పోషించనున్నారు. అయితే, ఆపరేషన్ కగార్ అనంతర పరిణామాల్లో బయటకు వచ్చిన దేవ్‌జీ-సంగ్రామ్ లేదా సోనూ-ఆశన్న వర్గాలు ఈ పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావడం లేదని తెలుస్తోంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలోకి అడుగుపెడుతున్న ఈ కొత్త పార్టీ, త్వరలో జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ... హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది.

## విచారణకు దానం పిటిషన్

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించగా, ఈ పిటిషన్‌ను బుధవారం (సెప్టెంబర్ 23) విచారించనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. హైకోర్టు తీర్పు వల్ల ఖైరతాబాద్ స్థానం ఖాళీగా మారి ఉపఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, హైకోర్టు ఉత్తర్వులపై వెంటనే స్టే విధించాలని దానం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనున్నారు. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు.

## టీచర్లు వర్సెస్ వైసీపీ




గురువులపై దాడులకు దిగడాన్ని ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తీరుతామని స్పష్టం చేశారు.

### శాప్ కార్యాలయం వద్ద ఏం జరిగింది?

మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ నేతలు కొద్ది రోజులుగా విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయని, తమ సర్టిఫికెట్లు, సాధించిన పతకాలు అన్నీ నిజమైనవని స్పష్టం చేసేందుకు స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయానికి చేరుకున్నారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్, ఎండీలను కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకోవాలని, వినతిపత్రం సమర్పించాలని వారు భావించారు.
అయితే, అదే సమయంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శాప్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు కూడా తమకు న్యాయం చేయాలని, తమపై నిరాధార ఆరోపణలు మానుకోవాలని ప్రతి నినాదాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోటాపోటీ నినాదాలతో ఆ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.

### వైసీపీపై నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు

వైసీపీ రోజురోజుకూ మరింత దూకుడుగా, అరాచకంగా వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. "విజయవాడలో గురువుల మీద రౌడీలు దాడులు చేస్తున్నారు. దీన్ని చూస్తూ ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండదు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు. విజయవాడలో సాక్షి రిపోర్టర్ ప్రమేయంతో ఒక ఉపాధ్యాయుడిపై జరిగిందని, వైసీపీ తీరు అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు. సమస్యలుంటే చట్టపరంగా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని, అంతేకానీ భౌతిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులపై రౌడీలను ఉసిగొల్పడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని హితవు పలికారు. గత ప్రభుత్వంలోనూ ఇదే విధంగా రౌడీయిజం, అరాచకాలతో పాలన సాగిందని, కుప్పంలో తనను సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాలపై ప్రతిపక్షానికి దమ్ముంటే ఆధారాలతో అసెంబ్లీకి రావాలని, అక్కడ తమ వద్ద ఉన్న ఆధారాలతో వారి నోరు మూయిస్తామని సవాల్ విసిరారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ పరిణామాలతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కాయి.



## 'సర్' పేరుతో వికృత చేష్టలు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన (సర్) పేరుతో చేపడుతున్న వింత, వికృత చర్యలు ప్రజల ప్రాథమిక ఓటు హక్కును కాపాడేలా లేవని, విజ్ఞతలేని తీరుతో ఓటర్లను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని సీపీఐ సీనియర్ నేత నారాయణ ఘాటుగా విమర్శించారు. సర్ ప్రక్రియ పేరుతో ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న వైఖరి 'ఎద్దు ఈనిందంటే దూడను గాట్లో కట్టేయమన్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా సాంకేతిక లోపాలు, తప్పులు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలో సరిదిద్దాలే తప్ప, దేశ మాజీ ఉపప్రధాని ఎల్.కె. అద్వానీ, ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వంటి అత్యున్నత ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేయడం ఏ రకమైన ప్రక్షాళన అని ఆయన నిలదీశారు. పేర్లలో చిన్నపాటి స్పెల్లింగ్ పొరపాట్లు, వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడం వంటి అత్యంత సహజమైన అంశాలను కూడా పెద్ద సమస్యలుగా చిత్రీకరించడం, తాతముత్తాతల పుట్టిన తేదీలను వెతకాలంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం విడ్డూరంగా ఉందని నారాయణ మండిపడ్డారు. దేశంలో ఉన్న కోట్లాది మంది ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో ఎన్నికల సంఘం అత్యంత పారదర్శకంగా, రాజ్యాంగబద్ధమైన నిష్పక్షపాతంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రధాని కార్యాలయం నడిపించే ఒక 'సురభి నాటకం'లో స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్ అపవిత్రమైన పావుగా మారకూడదని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

### తాతా మధు, నవీన్ రెడ్డిలకు
## హైకోర్టు నోటీసులు

**అసెంబ్లీ స్పీకర్ ను దూషించిన కేసు**

**అరెస్టు చేయవద్దంటూ నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన పోలీసులు**

**కౌంటర్ దాఖలు చేయాలంటూ మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు**

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సింగిడి)

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అసభ్య పదజాలంతో దూషించారనే ఆరోపణల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మధు, నవీన్ రెడ్డిలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం షాక్ ఇచ్చింది. నాంపల్లి సీనియర్ సివిల్ కోర్టు ఇచ్చిన అరెస్ట్, రిమాండ్ నిరాకరణ ఉత్తర్వులను సవాలు చేస్తూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం, ఈ వ్యవహారంలో తమ సమాధానాన్ని వివరణాత్మకంగా కౌంటర్ దాఖలు చేయాలని ఇద్దరు ఎమ్మెల్సీలకు అధికారిక నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావు కోర్టు ఎదుట వాదనలు వినిపిస్తూ, రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అత్యంత అనుచిత పదజాలంతో దూషించడమే కాకుం డా... విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులపై కూడా దాడులకు తెగబడ్డారని తెలిపారు. వీరిద్దరి అరెస్టును, రిమాండ్‌ను అడ్డుకుంటూ నాంపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. ఇరు వర్గాల ప్రాథమిక నివేదికలను పరిశీలించిన హైకోర్టు, తదుపరి స్పష్టత కోసం ఎమ్మెల్సీల కౌంటర్ దాఖలుకు ఆదేశిస్తూ తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.

ప్రభాతనవ సింగిడి
SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
22-9-2026

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (సింగిడి):** పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం నాగిరెడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు స్వరూప మహేందర్ నిర్మించుకున్న గృహప్రవేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని గృహప్రవేశం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంతింటి వసతి కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలకు రేషన్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదని అనేక సంక్షేమ పథకాలకు ఆధారమని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల సమస్యలను గుర్తించి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఎ సీ ఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, ఎ ఎం సీ చైర్మన్ గీతాసింగ్, స్థానిక సర్పంచ్ శేఖర్, కేశవపల్లి సర్పంచ్ మాణిక్యం, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తీరు ఆడలేక పాత గజ్జెలు అన్న చందం

**హామీల అమలులో**
**గోరంగా విఫలం**
**బిఆర్ఎస్ నాయకుడు**
**నరేందర్ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (సింగిడి):** ఆడటం చేతకాక గజ్జెలు పాతవి అన్న సామెత గుర్తుకు వస్తుందని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రక్కన పెట్టి అమలు చేయడం చేతకాక ప్రతిపక్ష నాయకుల నామస్మరణ చేస్తున్న ప్రభుత్వ విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వందరోజుల్లో అమలు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి దాటవేసే ధోరణి అవలంభిస్తూ కాలం గడుపుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇంటింటికి వెళ్ళి గ్యారంటీ కార్డులు పంపిణి చేశారని అన్నారు. మొదటి గ్యారంటీ మహిళలకు 25 వందల రుపాయల ఆర్థిక సహాయం హామీ ఇచ్చారని 33 నెలలు గడిచాయని మహిళలకు 82,500 రూపాయలు ప్రభుత్వం బాకీ పడిందని అన్నారు. బీడీ కార్మికులకు, వృద్ధులకు, 4000 రూపాయల పింఛన్ హామీ క్రింద 33 నెలలకు 6600 రూపాయలు బాకీ పడినట్లు తెలిపారు. దివ్యాంగులకు సహితం 6600 రూపాయలబాకీ ఉన్నట్లు ఆయన అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆడబిడ్డలకు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఏమైయిందని ప్రశ్నించారు. విద్యార్థినిలకు స్కూటీ మాటఏమిటీ అని అన్నారు. 12 వేల కోట్ల ఫీజు రియాంబర్స్ మెంట్ ఎక్కడని అన్నారు. రైతు భరోసా, వరి పంట బోనస్, రైతు కూలీ 12000 రూపాయల సహాయం, నిరుద్యోగుల భృతి, విద్యాభరోసా, ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం లాంటి హామీలు ఏమైయ్యాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాల గణనాథుడి సన్నిధిలో ఘనంగా మహా అన్నదానం

- భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన సుమారు 2 వేల మంది భక్తులు
- వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**రామచంద్రపురం, సెప్టెంబర్ 21 (సింగిడి):** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో 'బాల గణేష్ యూత్' ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కాలనీలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం సుమారు 1,500 నుంచి 2,000 మంది భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బాల గణేష్ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. గత ఏడేళ్లుగా కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రత్యేకంగా బాల గణనాథుడిని ప్రతిష్ఠించగా, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకుంటున్నారని పేర్కొన్నారు. కాలనీవాసులు, పెద్దలు, యువత అంతా ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ఏకమై ప్రతి ఏటా ఈ ఉత్సవాలను జయప్రదం చేస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో స్వామివారి లడ్డూ వేలంపాటను మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ యువత అసోసియేషన్ సభ్యులు,కాలనీ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లంబోదరుడి దీవెనలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి

**దూదిమెట్ల సోమేష్ యాదవ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** వినాయక నవరాత్రి వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్, పద్మా నగర్ ఫేస్ – 2 రోడ్ నెంబర్ 24, రామకృష్ణ నగర్‌లలో నిర్వహించిన వినాయక నవరాత్రి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో ఐక్యత, సామాజిక స్పృహను పెంపొందించేందుకు బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి మనలోని ఐక్యత, సామాజిక చైతన్యం కలిగించడమే గాక అందరూ కలిసి ఐకమత్యను పెంపొందిస్తుందని, వినాయకుడి కృపా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శౌరి రాజ్, దూదిమెట్ల కృష్ణ యాదవ్, కుమార్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సతీష్ రెడ్డి, విజయ్, రమేష్, సత్యం, కేదార్నాథ్, బద్రీనాథ్, వెంకట్ సాయి, నగేష్, సత్యం, దశరథ్, ప్రసాద్, సతీష్, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

**మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం**

**సొంటిరెడ్డి పూర్ణ రెడ్డి ప్రజలకు పిలుపు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ చిత్తారమ్మ దేవి నగర్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మట్టి వినాయక నిమజ్జన కార్యక్రమం విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో నేత్రపర్వంగా నిర్వహించారు. "మట్టి వినాయకులను పూజిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి, పర్యావరణహితంగా నిమజ్జనం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన సంప్రదాయాన్ని కాపాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, మట్టి వినాయక నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆగదు



**అల్వాల్, సెప్టెంబర్ 21 (సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆగదని అల్వాల్ సర్కిల్ ఉద్యమకారుల జేఏసీ హెచ్చరించింది. అల్వాల్ సర్కిల్ లోని తెలంగాణ అమరుల జేఏసీ వేదిక వద్ద కొనసాగుతున్న నిర వధిక నిరసన దీక్ష రిలే నిరాహార దీక్షలు 4వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో బి పరమేశ్వర్, సత్తయ్య కూర్చున్నారు, ఈ దీక్షలను గురుకుల జేఏసీ అధ్యక్షులు మామిడినారాయణ ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, అనంతుల సంతోష్, డోలి సుధీర్,నరేష్, లు సంఘీభావం తెలుపుతూ పాల్గొన్నారు

## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**బ్లాక్ స్పాట్స్‌ను తొలగించాలి**

**పట్టణ పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం**



**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 21 (సింగిడి):** సిద్దిపేట పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సైకిల్‌పై పర్యటించి ప్రత్యేక దృష్టి సారించారు. 15వ వార్డు ఇమాంబాద్ ప్రాంతంతో పాటు రింగ్‌రోడ్డు పరిసరాల్లో పారిశుధ్య పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్ల వెంట ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి వెంటనే తొలగించాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను కేవలం మున్సిపల్ పారిశుధ్య వాహనాలకే అందించాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ కోరారు. అనంతరం వినాయక నిమజ్జనం సందర్భంగా ఎర్రచెరువు, కోమటి చెరువులలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు,ఏర్పాట్లను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు సజావుగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా మున్సిపల్, పోలీసు అధికారులు సూచించిన నిబంధనలు గణపతి మండపాల నిర్వాహకులు పాటించాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** గాజుల రామారం సర్కిల్ ఇందిరానగర్‌లో 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో నూతన మంచినీటి పైపులైన్ సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, స్థానిక నాయకులు సయ్యద్ రషీద్ బేగ్, బుచ్చిరెడ్డి, ఆరిఫ్, కృష్ణ, యాదగిరి, బద్రి, కిరణ్, సుధాకర్, శివ, లాల్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమర్థ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించు స్వామి

- విఘ్నేశ్వరుడికి వినతిపత్రం
  అందజేసిన బాసుపల్లి వాసు గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** కుత్బుల్లాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సందర్భంగా కుత్బుల్లాపూర్ గ్రామంలోని గణనాథుడి సన్నిధిలో కుత్బుల్లాపూర్ గ్రామ నివాసి, బి.ఆర్.ఎస్. నాయకులు బాసుపల్లి వ్యాస్ గౌడ్ తెలంగాణ ప్రజల తరఫున మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భూలోకానికి విచ్చేసిన మీకు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను విన్నవిస్తున్నాం. ప్రజల సమస్యలను తొలగించి, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలన నుంచి కాపాడాలని ప్రార్థిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు, అన్యాయాలు, అవకతవకలకు ముగింపు పలికి ప్రజలకు న్యాయం జరిగేలా దీవించాలని వేడుకున్నానన్నారు. తెలంగాణ ప్రజలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా జీవించే పరిస్థితులు నెలకొల్పాలి. ప్రజల కష్టాలను తొలగించి, వారి సమస్యలకు పరిష్కారం చూపించి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని విఘ్ననాయకున్ని వేడుకున్నానన్నారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా ప్రజల మొర ఆలకించి తెలంగాణ ప్రజలకు అండగా నిలవాలి. రాష్ట్రంలో శాంతి, న్యాయం, సుభిక్షం వెల్లివిరియాలని, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలని, కేసీఆర్ పరిపాలన రావాలని మహాగణపతిని మనసారా ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి సన్నిధిలో తెలంగాణ ప్రజల విఘ్నాలను తొలగించాలంటూ ప్రార్థించమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్.నాయకులు ఆటో బలరాం, నార్లకంటి శ్యాం, కుంట వేణు, నదీమ్ రాయి, జీడిమెట్ల పద్మక్క, గౌతం, విజయ్, చిన్న రాజు, శ్రీనివాస్, రమేష్, చింటూ, బాలరాజ్, పరమేశ్, యాదయ్య, యాదగిరి, మల్లేష్ బి.ఆర్.ఎస్.శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గాజులరామారం సర్కిల్‌లోని ద్వారకా నగర్, శ్రీ వెన్‌ఎంక్లేవ్, మహదేవపురం, యండమూరి లేఅవుట్, ఇందిరా నగర్‌తో పాటు బాచుపల్లిలోని సత్యం హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ, నిజాంపేట్‌లోని పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా వినాయక మండపాల నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రషీద్ బేగ్, ప్రసాద్, ఆరిఫ్, దంపన బోయిన శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, హనుమంత రెడ్డి, దరువు అంజన్న, తెలంగాణ సాయి, సుమన్, జానకిరామ్, శ్రీధర్ గౌడ్, సుబ్బరాజు, మండపాల నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## మారుతి హిల్స్ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రులు

- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కౌన్సిలర్ బిజిలీ రాజు
- భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రసాదం స్వీకరించిన 2,500 మంది భక్తులు



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని మారుతి హిల్స్ కాలనీలో గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కాలనీవాసులు, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలను ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు ఏడవ రోజు సందర్భంగా భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కౌన్సిలర్ బిజిలీ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రారంభమైన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులకు వడ్డించారు. ఆపై కాలనీవాసులు, భక్తులతో కలిసి ఆయన కూడా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మారుతి హిల్స్ కాలనీవాసులు మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా వినాయక చవితి వేడుకలతో పాటు అన్ని పండుగలను కాలనీవాసులంతా కలిసికట్టుగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కాలనీ అభివృద్ధిలో స్థానిక మాజీ కౌన్సిలర్ బిజిలీ రాజు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వారు ప్రశంసించారు. బిజిలీ రాజుతో పాటు ఆయన కుటుంబ సభ్యులందరికీ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో దాదాపు 2,000 నుంచి 2,500 మంది కాలనీవాసులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయలక్ష్మి నగర్‌లో ఘనంగా గణపతి నిమజ్జనం

- కేరళ కళాకారుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో శోభాయాత్ర
- రూ.1.45 లక్షలు పలికిన గణపతి లడ్డూ
- హాజరైన కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు



**అమీన్‌పూర,సెప్టెంబర్ 21 (సింగిడి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ జయలక్ష్మి నగర్‌లో 'టీమ్ సుజయ్ అండ్ ఫ్రెండ్స్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గత ఏడేళ్లుగా క్రమం తప్పకుండా నవరాత్రులు నిర్వహిస్తున్న నిర్వాహకులు, ఈసారి నిమజ్జనోత్సవాన్ని మరింత విశేషంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుద్దీపాలు, పూలతో ముస్తాబు చేసిన ప్రత్యేక వాహనంపై గణనాథుడిని కొలువుదీర్చి శోభాయాత్ర ప్రారంభించారు. కేరళ నుంచి ప్రత్యేకంగా రప్పించిన కళాకారుల విన్యాసాలు, వినూత్న బ్యాండ్ మేళాలు, డప్పుల మోతలు శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల జై గణేశ నామస్మరణలు, బ్యాండ్ చప్పుళ్లతో వీధులన్నీ మార్మోగాయి. యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కోలాహలంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహం నింపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు విచ్చేశారు. వారికి టీమ్ నిర్వాహకుడు సుజయ్ మరియు మిత్రబృందం ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాట భక్తుల మధ్య పోటాపోటీగా సాగింది. మల్లికార్జున నగర్‌కు చెందిన అనికేత్ రూ. 1,45,000/- పాడుకుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లక్కీ డ్రా విభాగంలో జయలక్ష్మి నగర్‌కు చెందిన చిన్నారావు లడ్డూను గెలుచుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో శోభాయాత్ర అంతటా పండుగ కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెరవీందర్, మున్నా, మహేష్ గౌడ్, రమేష్ యాదవ్, బిక్షపతి, అనిల్ యాదవ్, మల్లేష్,సురేష్ నాయక్, సుజయ్ అండ్ వారి స్నేహితులు , కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**గణనాథులను దర్శించుకున్న**
**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతవర
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
22-9-2026

# ఎడిటోరియల్

Editorial

## గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ... ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా.. ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయ డం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలో పేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామా లను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయటపడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్ లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకా లకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్య మంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్ర మలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగా ణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజ ధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమి స్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్ద తుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.

## ఏకేశ్వరోపాసకులు గురు నానక్
# నేడు సిక్కు మత స్థాపకుని వర్ధంతి

పది మంది సిక్కు మత గురువుల్లో మొదటి వాడు, సిక్కు మత స్థాపకుడు గురు నానక్ దేవ్ జీ(1469--1539) 1469 నవంబర్? 29న తల్వాండీ గ్రామంలో (ప్రస్తుతం లాహోర్ సమీపంలోని నాన్కానా సాహెబ్) ఒక హిందూ కుటుంబంలో జన్మించాడు. ఆ ప్రాంతం ఇప్పుడు పాకిస్థాన్?లో ఉంది. ఆయన తండ్రి మెహతా కలు ప్రభుత్వంలో భూ రెవెన్యూ వ్యవహారాల గుమాస్తాగా పనిచేసే హిందూ పట్వారీ. నానక్ తల్లి మాతా త్రిపుర, ఆయనకి బీబీ నాన్కీ అనే అక్క ఉన్నారు.గురు నానక్ దేవ్ జీ చిన్నతనం నుంచి ప్రశ్నించే, ఆలోచించే తత్త్వంతో ఉండేవాడు. చిరు వయసులోనే మత పరంగా ఉపనయనం చేసి జంధ్యం వేయబోగా తిరస్కరించి, అంతకన్నా భగవంతుని నిజ నామాన్ని హృదయంలో ధరిస్తాననీ, నూలు పోగులా అది తెగి పోవడం, మట్టిలో కలిసిపోవడం, తగలబడడం, పోవడం లేక అఖండంగా రక్షణను ఇస్తుందనీ వాదించాడు. అత్యంత పిన్న వయసు నుంచీ బీబీ నాన్కీ తన తమ్ముడిలో భగవంతుని జ్యోతి చూడ గలిగేవాడు, కానీ ఈ రహస్యాన్ని ఎవరికీ చెప్పలేదు. ఆమె గురు నానక్ దేవ్ జీ తొలి శిష్యురాలిగా పేరొందారు. చిన్న తనం లోనే నానక్ హిందూ మతం లోని తాత్త్వికతపై ఆకర్షితుడై, జీవితం లోని రహస్యాలను అన్వేషించేందుకు ఇల్లు వదలి వెళ్ళి పోయారు. ఇదే సమయంలో నానక్ భారత దేశంలోని ముఖ్యులైన తాత్త్వికులు, బోధకులు కబీర్, రవిదాస్ (1440-1518)లను కలుసు కున్నారు. నానక్ బతాలాకు చెందిన వ్యాపారి మూల్ చంద్ చోనా కుమార్తె సులేఖ్నీని వివాహం చేసుకున్నారు, ఆయనకు శ్రీచంద్, లక్ష్మీదాస్ అనే కుమారులు జన్మించారు. ఆయన అక్క నాన్కీ భర్త, బావగారైన జైరాం నానక్ కు సుల్తాన్ పూర్ లో ప్రభుత్వ ధాన్యా గారంలో మేనేజరుగా ఉద్యోగం ఇప్పించారు. 28 సంవత్సరాల వయసులో ఒక ఉదయం గురు నానక్ దేవ్ సామాన్యంగా నదికి స్నానం చేసి, ధ్యానం చేసుకు నేందుకు వెళ్ళాడు. ఆ తర్వాత ఆయన మూడురోజుల పాటు ఎవరికి కనిపించకుండా పోయాడు. తిరిగి వచ్చాక ఆయన "దేవుని పవిత్రాత్మను నింపుకున్నాను" అన్నాడు. ఆయన తిరిగివచ్చాకా తొలి మాటల్లో ఒకటి: హిందువూ లేదు, ముస్లిమూ లేదు. ఈ మత సామరస్య బోధలతో ఆయన బోధలు వ్యాపింప జేయడం ప్రారంభించాడు. నానక్ హిందూ, ఇస్లామియా మత గ్రంథాలు చదివాడు కానీ, ఈ రెండు మతాలకి భిన్నమైన సిక్కు మతమును స్థాపించాడు. సిక్కు మతం ఏకేశ్వరోపాసక మతము. వీరు ఏక్ ఓంకార్ (ఏకైక దేవుడు) ని నమ్మతారు. ఏకేశ్వరోపాసనను ప్రబోధించి కుల వ్యవస్థను వ్యతిరేకించిన గురువు. నానక్ తరువాత గురు పరంపర కొన సాగింది. ఐదవ గురువు అర్జున్, తనకు ముందు గురువులకు దైవం అనుగ్రహించిన సూక్తులను, బోధలను సంకలనం చేసి "గురు గ్రంథ సాహిబ్" పవిత్ర గ్రంథానికి రూప కల్పన చేశాడు.

వేల కొద్దీ కిలో మీటర్లను చుడుతూ భగవంతుని సందేశాన్ని ప్రబోధిస్తూ నాలుగు సుస్పష్టమైన ప్రధాన దిశల్లో నాలుగు ప్రత్యేకమైన ప్రయాణాలు సాగించాడు, వీటినే ఉదాసీలు అని పిలుస్తారు. గురు నానక్ తన జీవిత చివరి సంవత్సరాల్లో ఉచిత ప్రసాదం లభించే కర్తార్ పూర్ లో జీవించారు. తన ఆహారాన్ని మత భేదం, కుల భేదం, ధన భేదం లేకుండా పంచు కోడాన్ని ఆచరించే వారు గురు నానక్. గురు నానక్ పొలాల్లో పనిచేసి జీవిక సాగించే వాడు. కొత్త సిక్కు గురువుగా భాయ్ లెహ్నాను ప్రకటించాక సెప్టెంబరు 22న 1539లో 70వ ఏట కర్తార్ పూర్ , మొఘల్ సామ్రాజ్యం (ప్రస్తుత పాకిస్తాన్) లో మరణించాడు. చివరి సంవత్సరాల 55 ఏళ్ళ వయసు వరకు, నానక్ కర్తార్‌పూర్‌లో స్థిరపడి, మరణించే వరకు అక్కడే నివసించాడు. ఈ కాలంలో, అతను అచల్‌లోని నాథ్ యోగి కేంద్రానికి, మరియు పాక్‌పట్టన్ మరియు ముల్తాన్ యొక్క సూఫీ కేంద్రాలకు స్వల్ప ప్రయాణాలు చేశాడు. మరణించే సమయానికి, నానక్ పంజాబ్ ప్రాంతంలో అనేక మంది అనుచరులను సంపాదించాడు. నానక్ మాటలు 974 కవితా శ్లోకాలు లేదా శబ్ద రూపంలో సిక్కు మతం యొక్క పవిత్ర గ్రంథమైన గురు గ్రంథ్ సాహిబ్‌లో నమోదు చేయ బడ్డాయి. కేవలం పంజాబీలు మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది గురు నానక్ ను ఆరాధిస్తారు. సిక్కులు ఏకేశ్వరోపాసన చేస్తారు. ఓంకారాన్ని ఏకైక దేవునిగా పూజిస్తారు. గురు నానక్ వర్ధంతి సందర్భంగా గురు ద్వారాల్లో సిక్కులు పవిత్ర మత గ్రంథంగా భావించే "గురు గ్రంథ సాహిబ్" ను 48 గంటల పాటు నిరంతరంగా పఠిస్తారు. ఇలా చదవడాన్ని "అఖండ పఠనం" అంటారు.

రావి నది ఒడ్డున ఉన్న కర్తార్?పూర్?లో గురునానక్? దేవ్ నిర్మించిన గురుద్వారా సిక్కులకు పవిత్ర ప్రదేశం. దేశ విభజన వల్ల పాకిస్థాన్ పరిధిలోకి వెళ్లిపోయిన ఆ సాహిబ్? మన దేశంలో పంజాబ్? రాష్ట్రం గురుదాస్ పూర్ జిల్లాలోని డేరా బాబా నానక్ నుంచి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇండియా, పాకిస్థాన్? ఇంటర్నేషనల్? బోర్డర్? నుంచి మూడు కిలోమీటర్లు వెళితే ఈ మందిరానికి చేరుకోవచ్చు.


గురునానక్? దేవ్? మరణించటానికి ముందు సుమారు 18 ఏళ్ల పాటు ఆ ప్రాంతం లోనే ఉన్నాడని, సిక్కు మతస్తులను కూడా తొలిసారి ఇక్కడే సమావేశ పరిచారని చెబుతుంటారు. తమ మత గురువు శాశ్వత విశ్రాంతి తీసుకున్న ఈ గురుద్వారా అంటే సిక్కులకు ఎంతో భక్తి. దీంతో నాటి పాటియాలా మహారాజు, పంజాబ్? సీఎం కెప్టెన్? అమరీందర్? సింగ్ తాత భూపిందర్? సింగ్? పునర్నిర్మించారు. ఈ కర్తార్?పూర్? సాహిబ్? ఓసారి వరదల వల్ల డ్యామేజ్? అయింది. పాకిస్థాన్? ప్రెసిడెంట్ జనరల్? పర్వేజ్? ముషారఫ్? హయాంలో పునరుద్ధ రించ బడింది. ఈ పుణ్య క్షేత్రాన్ని ఇండియా బోర్డర్? నుంచి డైరెక్ట్?గా చూడవచ్చు. గురుద్వారా కనిపించకుండా చుట్టు పక్కల అడ్డంగా ఉండే పొడవైన చెట్లను పాకిస్థాన్? వాళ్లు ఎప్పటి కప్పుడు కొడుతుంటారు. ఇండియా నుంచి సిక్కులు కర్తార్?పూర్? గురుద్వారా సందర్శనకు ఏటా ముఖ్యంగా నాలుగు సార్లు వెళు తుంటారు. ఒకటి.. బైశాఖి పండగ సందర్భంగా. రెండు.. సిక్కుల ఐదో గురువు అర్జున్? దేవ్? అమరుడైన రోజు. మూడు.. మహా రాజా రంజిత్? సింగ్? వర్ధంతి నాడు. నాలుగు.. గురు నానక్ దేవ్? జయంతి రోజు. ఈ నాలుగు సందర్భాల్లో మన దేశ భక్తులు పాకిస్థాన్? లోని అన్ని గురు ద్వారాలకూ వెళ్లేందుకు డైరెక్ట్? యాక్సెస్? ఉంటుంది. మూడు కిలోమీటర్లు వెళితే ఈ మందిరానికి చేరుకోవచ్చు. ఈ మార్గంలో ఇండియా, పాకిస్థాన్? మధ్య రావి నది పారుతోంది. దీన్ని దాటి వెళ్లాలంటే బ్రిడ్జ్? కట్టాలి. ఈ కారిడార్?ను ఇండియా.. పంజాబ్? రాష్ట్రం గురుదాస్?పూర్? జిల్లాలోని డేరా బాబా నానక్? నుంచి నిర్మించాల్సి ఉంది. కారిడార్? నిర్మాణానికి గత ఏడాది నవంబర్? 26న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారు. రెండు రోజుల తర్వాత పాక్? ప్రధాని ఇమ్రాన్? ఖాన్? శ్రీకారం చుట్టారు. నాటి ప్రధాని అటల్? బిహారీ వాజ్?పేయి నాయకత్వంలో లాహోర్ కు బస్సు యాత్ర జరిగింది. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య రోడ్డు, రైలు సదుపాయాలు వచ్చాయి. వివిధ దేశాల భక్తులు గురు ద్వారాకు బస్సుల్లో వెళ్లేటప్పుడు పాకిస్థాన్? రేంజర్లు ఆర్మీ కాన్వాయ్?తో ఫుల్? సెక్యూరిటీ కల్పిస్తారు. కర్తార్?పూర్? కారిడార్? నిర్మాణం పూర్తైతే బోర్డర్? క్రాసింగ్? లింకేజ్? రోడ్డు అందుబాటు లోకి వస్తే మన దేశం నుంచి భక్తులు గురుద్వారా దర్బార్? సాహిబ్?కి నేరుగా చేరుకోవచ్చు. భారతీయులకు పాస్?పోర్టులు, వీసాలు లేకుండానే యాత్రలో పాల్గొనేందుకు వీలుంటుంది. గురునానక్ దేవ్ 483వ వర్ధంతి (సెప్టెంబరు 22) సందర్భంగా కర్తార్‌పుర్‌లోని గురుద్వారా దర్బార్ సాహిబ్‌ను సిక్కు భక్తులు సందర్శించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించింది. కరోనా నేపథ్యంలో వచ్చే భక్తులకు పూర్తిస్థాయి వ్యాక్సినేషను ధ్రువపత్రాలను తప్పనిసరి చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

## శేషశయనుని లీల...
# త్రివిక్రముని కరుణ: పరివర్తిని ఏకాదశి విశిష్టత

సనాతన భారతీయ ధర్మసంస్కృతిలో కాలగణన కేవలం రోజులను లెక్కించే సాధనం మాత్రమే కాదు; అది ఆత్మశుద్ధికి, పరమాత్మ సంధానానికి నిర్దేశించిన ఒక అపురూప సాధన క్రమం. అటువంటి పుణ్యప్రదమైన తిథులలో ఏకాదశి అత్యంత పవిత్రమైనది కాగా, చాతుర్మాస్య వ్రత కాలంలో భాద్రపద శుక్ల పక్షాన ఆవిర్భవించే ఏకాదశిని 'పరివర్తిని ఏకాదశి' అని భక్తిప్రపత్తులతో కొలుస్తారు. దీనికే పురాణ వాఙ్మయంలో పార్శ్వ ఏకాదశి, వామన ఏకాదశి, పద్మ ఏకాదశి, జయంతి ఏకాదశి అను దివ్య నామాంతరాలు కలవు. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు క్షీరసాగర మథన తరంగాలపై, అనంత శేషుని తల్పంపై యోగనిద్రలోకి ఉపక్రమించిన జగద్రక్షకుడు శ్రీమహావిష్ణువు, ఈ భాద్రపద శుక్ల ఏకాదశి నాటికి కాక, దుష్టశిక్షణ శిష్టరక్షణకై శ్రీహరి ధరించిన దివ్య అవతారాలలో ఐదవదైన 'వామనావతార' విశిష్టతతోనూ పెనవేసుకుని ఉన్నది. గర్వగ్రస్తుడైన బలిచక్రవర్తి యజ్ఞవాటికలో బ్రహ్మచారి వటువుగా ప్రవేశించి, మూడడుగుల నేలను యాచించి, త్రివిక్రముడై అనంత విశ్వాన్ని పాదపద్మాలతో కొలిచి, చివరకు బలిని పాతాళ లోకానికి అనుగ్రహించి ధర్మసంస్థాపన కావించిన లీలా విశేషం ఈ దినాన స్మరణీయం. అందువల్లనే ఈ తిథిని వామన జయంతి సందర్భంగా వామన రూపధారిగా ఉన్న నారాయణుని పూజించే ఆచారం వైష్ణవ సంప్రదాయాలలో విస్తృతంగా కనిపిస్తుంది.

?2026 సంవత్సర కాలమాన గణన ప్రకారంగా,



సరిగ్గా రెండు మాసాలు పూర్తి చేసుకుని శయన స్థితిలో ఒక పార్శ్వము నుంచి మరొక పార్శ్వమునకు పక్కకు ఒరిగి శయనిస్తాడని ప్రతీతి. "పరివర్తనం" అనగా స్థితి మార్పు; జగన్నాథుని అంగ పరివర్తనం హేతువుగా ఈ పర్వదినానికి 'పరివర్తిని' అనే సార్థక నామధేయం స్థిరపడింది.


ఈ విశేష వ్రత ప్రాశస్త్యాన్ని సంస్కృత శ్లోకం ఇలా ప్రస్తుతిస్తుంది:
"పరివర్తయతే యస్మాత్ శయనే భగవాన్ హరిః।
తస్మాత్ పరివర్తినీ ప్రోక్తా సర్వపాప ప్రణాశినీ ॥"
(శేషశయ్యపై భగవానుడు ఒక వైపు నుంచి మరొక వైపునకు ఒరిగే పవిత్ర దినం కాబట్టి, సకల పాపక్షయం కలిగించే ఈ పుణ్యతిథిని పరివర్తిని ఏకాదశి అంటారు).

?ఈ ఏకాదశి కేవలం శయన పరివర్తనకే పరిమితం

భాద్రపద శుక్ల ఏకాదశి తిథి సెప్టెంబర్ 21వ తేదీ సోమవారం రాత్రి ప్రవేశించి, మరుసటి దినమైన సెప్టెంబర్ 22వ తేదీ మంగళవారం సాయంత్రం వరకు వ్యాపించి ఉంటుంది. స్మార్త, వైష్ణవ ధర్మశాస్త్రాల ప్రామాణికమైన 'ఉదయ తిథి' (సూర్యోదయ సమయానికి ఉన్న తిథి) నియమాన్ని అనుసరించి, సెప్టెంబర్ 22, మంగళవారం నాడే భక్తులు ఉపవాస వ్రతాన్ని అత్యంత నిష్ఠతో ఆచరించవలసి ఉంటుంది. తదనంతరం, సెప్టెంబర్ 23, బుధవారం వేకువజామున ద్వాదశి ఘడియలు నిలిచివున్న సమయంలో శాస్త్రోక్తంగా విష్ణు నైవేద్య సమర్పణానంతరం నిర్దేశిత ముహూర్తంలో 'వ్రత పారణ' (ఉపవాస విరమణ) చేయవలెను.

?పరివర్తిని ఏకాదశి ఆచరణలో అంతఃచేతనను జాగృతం చేసే ఆధ్యాత్మిక నియమావళి దాగి ఉంది. ఈ పుణ్యదినాన సూర్యోదయానికి ముందే ఉషఃకాలంలో స్నానమాచరించి, విష్ణు పంచాయతన పూజను గావించాలి. తులసీదళాలతో శ్రీహరిని అర్చించడం, "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను ద్వాదశాక్షరీ మహామంత్రాన్ని జపించడం, శ్రీమద్విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేయడం ద్వారా చిత్తశుద్ధి చేకూరుతుంది. ఈ వ్రతంలో అన్నపానాదులను త్యజించి నిరాహారంగా ఉండటం ఒక బాహ్య నియమం మాత్రమే; అగ్నివంటి ఇంద్రియ వాంఛలను అణచివేసి, నిశ్చలమైన మనస్సుతో భగవద్ధ్యానంలో లీనమవడమే పరమ ధ్యేయం. అశక్తులు, వృద్ధులు, అనారోగ్యవంతులు తృణధాన్యాలు, పప్పుదినుసులు విసర్జించి, ఫలాహారం, క్షీరము వంటి సాత్త్విక ఆహారాన్ని స్వీకరించి వ్రతాన్ని ఆచరించవచ్చునని శాస్త్రం వెసులుబాటునిచ్చింది.

?తత్త్వదృష్టితో పరికించి చూస్తే, ఈ పర్వదినం మానవ ప్రవర్తనలో ఒక ఆంతరంగిక "పరివర్తన"ను ఆకాంక్షిస్తుంది. జగన్నాథుడు పక్కకు ఒరిగే లీల కేవలం భౌతిక దృశ్యం కాదు; అది అవిద్య నుంచి విద్య వైపునకు, తమస్సు నుంచి జ్యోతిర్మార్గం వైపునకు, స్వార్థం నుంచి నిస్వార్థ సమర్పణా భావం వైపునకు మనిషి ఆలోచనా సరళిని మలచుకోవాలనే నిగూఢ సందేశం. మనలోని దుర్గుణాలను, రాగద్వేషాలను ప్రక్షాళన చేసుకుని సత్యం, ధర్మం, దయ, శాంతి వంటి దైవీ సంపదలను అలవరచుకోవడమే నిజమైన 'పరివర్తన'. గోదావరీ తీరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి వంటి లక్ష్మీనరసింహ ఆలయాలలోనూ, దక్షిణ భారతదేశంలోని అనేక వైష్ణవ దివ్యదేశాలలోనూ ఈ పుణ్యదినాన స్వామివారికి విశేష తిరుమంజనములు, సహస్రనామార్చనలు, అఖండ దీపారాధనలు సంప్రదాయబద్ధంగా వైభవంగా జరుగుతాయి. ఉపవాస నిష్ఠ, భగవద్భక్తి, దానగుణం, సేవానిరతి కలగలిసిన పరివర్తిని ఏకాదశి వ్రతాచరణం మానవాళికి ఐహిక సుఖాలతో పాటు ఆముష్మిక ముక్తిని ప్రసాదించే దివ్య తరుణోపాయం.



## విమానాశ్రయానికి బాపూజీ పేరు
# విమానాశ్రయానికి

మంత్రి పదవి చేతిలో ఉండగానే తెలంగాణ కోసం ఆ పదవినే త్యజించిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతమైన వేళ మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ఆకాంక్ష వైపు నిలిచిన ఆయన త్యాగం రాజకీయ చరిత్రలో అరుదైన ఘట్టం. పదవిని కాపాడుకోవడం సులువు.. పదవినే వదిలి ప్రజల కోసం నిలవడం అసలైన నాయకత్వం. అందుకే వరంగల్ మామునూరులో రూపుదిద్దుకోనున్న విమానాశ్రయానికి బాపూజీ పేరు పెట్టాలన్న ప్రతిపాదనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలే విమానాశ్రయానికి పేరు సూచించాలని కోరడం ప్రజాస్వామిక అవకాశం. రూ.295 కోట్లతో భూసేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు భూమి అప్పగించిన నేపథ్యంలో వరంగల్ మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కొత్త ద్వారం కానుంది. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు మెరుగైన రవాణా అనుసంధానం దోహదపడితే.. ఆ ద్వారం పేరు కూడా తెలంగాణ చరిత్రను ప్రపంచానికి పరిచయం చేసేలా ఉండాలి.

రుద్రమ, కాకతీయ, సమ్మక్క-సారలమ్మ పేర్లు తెలంగాణ చరిత్రకు గర్వకారణమే. కానీ బాపూజీ పేరు ఆధునిక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తుంది. 1942 క్విట్ ఇండియా ఉద్యమం నుంచి నిజాం వ్యతిరేక పోరాటం, 1952 నాన్‌ముల్కీ ఉద్యమం, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ఆయన ప్రజా జీవితంలో పోరాటమే ప్రధానంగా కనిపిస్తుంది. ముఖ్యంగా అధికారం చేతిలో ఉన్నప్పుడే దానిని వదిలిన త్యాగమే ఆయన పేరుకు ప్రత్యేక ముద్ర.

పద్మశాలి కుటుంబంలో జన్మించిన బాపూజీ ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదు. బీసీ వర్గాల సామాజిక గౌరవం, హక్కుల కోసం కూడా ఆయన కృషి చేశారు. అందువల్ల ఆయన పేరును వరంగల్ మామునూరు విమానాశ్రయానికి పెట్టడం ఒక వ్యక్తిని స్మరించుకోవడమే కాదు.. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన నాయకత్వం తెలంగాణ చరిత్రను నిర్మించిందనే సందేశాన్ని కొత్త తరానికి అందించడం కూడా అవుతుంది. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ వర్గాలకు ఇది ఆత్మగౌరవ భావనను కలిగించే గుర్తింపుగా నిలవవచ్చు.

రేవంత్‌రెడ్డి ముందుంచిన ఈ పేరు సూచనను కేవలం నామకరణ ప్రక్రియగా చూడాల్సిన అవసరం లేదు. ప్రజల ఆకాంక్ష, చరిత్ర, సామాజిక ప్రాతినిధ్యం, ప్రాంతీయ అభివృద్ధి---ఈ నాలుగింటినీ కలిపే నిర్ణయంగా మలచవచ్చు. బాపూజీ పేరుకు ప్రజల్లో విస్తృత ఆదరణ లభిస్తే అది సామాజికంగా ప్రభుత్వానికి మరింత అనుబంధాన్ని పెంచే అంశంగా మారవచ్చు. అయితే తుది నిర్ణయం ప్రజాభిప్రాయం, చారిత్రక ప్రాముఖ్యత, ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకుని ఉండాలి.


వరంగల్--మామునూరు విమానాశ్రయానికి "కొండా లక్ష్మణ్ బాపూజీ అంతర్జాతీయ విమానాశ్రయం"గా నామకరణం చేయాలి. పదవి కోసం తెలంగాణను వదలకుండా, తెలంగాణ కోసం పదవినే వదిలిన మహోన్నత నాయకుడికి అంతకంటే సముచితమైన గౌరవం ఏముంటుంది? ఆ విమానాశ్రయం నుంచి ప్రతి విమానం ఆకాశంలోకి ఎగిరినప్పుడూ బాపూజీ త్యాగం, తెలంగాణ ఆత్మగౌరవం ప్రపంచానికి పరిచయం కావాలి.

-|XèÕ| + ‹ŠÖ&f+
ç|˜Óý²Hà EsÁ•*dÝT¼
9133947176

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మానకొండూర్‌లో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, సెప్టెంబర్21(సింగిడి):** పేద కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అండగా నిలుస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 27వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను 139 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే దసరా సందర్భంగా మహిళలకు మరో తీపి కబురు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేకపోయిందని కవ్వంపల్లి విమర్శించారు. బతికి ఉన్నవారి పేర్లను మృతుల జాబితాలో చేర్చి రేషన్ కార్డులు తొలగించిన ఘటనలు



కూడా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతోపాటు, నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. 139 మందికి రూ. 39.90 లక్షల సాయం 27వ విడతలో మానకొండూర్ మండలానికి చెందిన 139 మంది లబ్ధిదారులకు రూ. 39.90 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం మంజూరైందని ఎమ్మెల్యే తెలిపారు. మంజూరైన మొత్తాన్ని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశామన్నారు. గతంలో కంటే వేగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని కూడా పెంచిందని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ కుమార్, ఊటూరు, దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాసరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, బుర్ర శ్రీధర్ గౌడ్, రామడుగు హరీష్, మీస సత్యనారాయణ, బోళ్ల మురళీధర్, గొల్లెన కొమురయ్య, బండి మల్లేషం, సాయిరి దేవయ్య, తాళ్లపల్లి నరేష్, కోండ్ర నరేష్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్, బొంగోని సునిల్, ఎన్. బాపురావు, గుడాల మహేందర్,ఏ,గుడాల శ్రీనివాస్ గౌడ్, డి. శ్రీనివాస్, బి. రమేశ్, నల్ల సూర్య,ముక్కెర సతీష్ కుమార్, అంజయ్య, తమిశెట్టి రాజేశ్, జీడి శ్యామ్, చెలికంటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు



- తెలంగాణ సాధనలో లక్ష్మణ్ పాత్ర కీలకం
- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్
- "కొండా"విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం

**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (సింగిడి):** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ఎంతో మందికి ఆదర్శమని తన ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. పద్మశాలి కుల బంధువులతో తనకు విడదీయరని అనుబంధం ఉందని తను రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందడంలో పద్మశాలీల పాత్ర ఉందని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ప్రశాంత్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో వారికి అండగా ఉంటానని వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు. పద్మశాలి వాడలో ఒక కమాన్ నిర్మిస్తానని నూతన విగ్రహ ఏర్పాటు చేయడం తన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ చుంచు రమాదేవి మరో పద్మశాలి ముద్దుబిడ్డ దిడ్డి కోమల వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చెంచు రమాదేవి చింతల శ్రీనివాస్ రెడ్డి రాము తో పాటు నాయకులు చుంచు శివ ఉడుత రమేష్ మనోహర్ పరకాల వీరేశలింగం పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిబిడ్డల ఆరోగ్యమే "సురక్ష "లక్ష్యం

ఆరు సంవత్సరాల ప్రయాణంలో అలుపెరుగని సేవలు

సురక్షితంగా 1500 డెలివరీలు

రికార్డ్ సృష్టించిన డాక్టర్ స్వర్ణలత



**జమ్మికుంట, సెప్టెంబర్ 21 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించి ఆరు సంవత్సరాల కాలంలో ఎంతోమంది తల్లుల జీవితాల్లో వెలుగులు నింపి పిల్లలు లేని తల్లులకు పిల్లలు కలిగేలా ప్రత్యేక వైద్యం అందించి 1500 డెలివరీలు విజయవంతంగా పూర్తి చేసిన ఘనత సురక్ష ఆసుపత్రి డాక్టర్ కె స్వర్ణలత కు దక్కింది. ఆస్పత్రి ప్రారంభించి ఆరు సంవత్సరాలు ఆయన సందర్భంగా ఇప్పటివరకు 15 వందల డెలివరీ లను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించారు. జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రతినిత్యం సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వైద్యం కోసం ఎంతోమంది మహిళలు సురక్ష ఆసుపత్రికి రావడం జరుగుతుంది. 1500 కాన్పులు విజయవంతం చేసిన డాక్టర్ కే స్వర్ణలత మాట్లాడుతూ, ఆస్పత్రి ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తయిందని ఇప్పటివరకు విజయవంతంగా 1500 మంది తల్లులకు సంతానం కలగడం నా చేతుల మీదుగా వారికి వైద్యం అందించడం జీవితంలో మర్చిపోలేని ఒక అనుభూతి అని తెలిపారు. తన వద్దకు చాలామంది మహిళలు సంతానం కలగడం లేదని వస్తుంటారని వారికి ప్రత్యేకమైన చికిత్స అందించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించి సంతానం కలిగేలా వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. పిల్లలు లేని తల్లిదండ్రులకు సురక్షలో సురక్షితమైన సంతాన సౌఫల్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి వారు పిల్లల కోసం కన్న కలలను నిజం చేస్తున్నామని తెలిపారు. మాపై నమ్మకంతో మా వద్దకు వస్తున్న మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం అని తెలిపారు. మాకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న ఆసుపత్రి సిబ్బందికి మాపై నమ్మకంతో వస్తున్న తల్లిదండ్రులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పాలకవర్గం, అధికారులు

కెనాల్‌లో నీటి లభ్యతపై అధికారుల చర్చ..

ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి



**జమ్మికుంట సెప్టెంబర్ 21 (సింగిడి):** గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు నిమజ్జన ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవడంతో ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌లో ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవడంతో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిమజ్జనానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావడంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. కెనాల్‌లో నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఆ నీరు హుజురాబాద్ నిమజ్జన ప్రాంతం వరకు చేరుతుందా లేదా అనే అంశంపై కొంత సందిగ్ధత నెలకొంది. ఒకవేళ కెనాల్‌లోకి నీరు చేరకపోతే ప్రత్యామ్నాయంగా ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసి గణనాథుల నిమజ్జనానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ మాధవి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**మానకొండూర్, సెప్టెంబర్21(సింగిడి):** మానకొండూర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మానకొండూర్ చెరువు వద్ద వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్‌తోపాటు మానకొండూర్ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు మానకొండూర్ చెరువుకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువు పరిసరాల్లో కాంతివంతమైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతోపాటు, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. గజ ఈతగాళ్లను కూడా ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులు, వాహనాల రాకపోకలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట వాహనాలను దారి మళ్లించాలని పోలీసు అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. రెవెన్యూ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఇరిగేషన్,మున్సిపల్, వైద్యఆరోగ్య తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వర్షిణీ, ఎంపీవో సంతోష్ రావు, సీఐ శ్రీలత, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి,పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్,రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, కిషన్ రావు,బుర్ర శ్రీధర్ గౌడ్, రామడుగు హరీష్, మీస సత్యనారాయణ, బోళ్ల మురళీధర్, గొల్లెన కొమురయ్య,బండి మల్లేషం, సాయిరి దేవయ్య, తాళ్లపల్లి నరేష్, కోండ్ర నరేష్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్, బొంగోని సునిల్, ఎన్. బాపురావు,గుడాల మహేందర్, జేడీ శ్యామ్, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, డి. శ్రీనివాస్, బి. రమేశ్, నల్ల సూర్య,ముక్కెర సతీష్ కుమార్, అంజయ్య, తమిశెట్టి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను మార్చాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పిడిఎస్యు నాయకులు



**జమ్మికుంట సెప్టెంబర్ 20 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని సొంత భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, విద్యార్థులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న అద్దె భవనంలో బీసీ హాస్టల్ నిర్వహిస్తున్న అంశంపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని, సమయపాలన పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్న వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో బీసీ హాస్టల్ కు సొంత భవనం ఉన్నప్పటికీ ,విద్యార్థులను అద్దె భవనంలో ఉంచి హాస్టల్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఆ భవనంలో విద్యార్థులకు అవసరమైన వసతులు సక్రమంగా లేకపోవడంతో పాటు, భవనం పరిస్థితి పై విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోందని తెలిపారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి తగిన తనిఖీలు నిర్వహించకుండా హాస్టల్ కొనసాగించడం సరికాదని, సంబంధిత అధికారులు వెంటనే భవనాన్ని పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న అద్దె భవనాన్ని వెంటనే తనిఖీ ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సొంత భవనంలోనే హాస్టల్ నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా హాస్టల్ లోని సౌకర్యాలు,భద్రతా ప్రమాణాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేయాలన్నారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత వార్డెన్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో వార్డెన్స్ సమయపాలన పాటించడం లేదని,విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వార్డెన్స్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లోకిని రమేష్,జిల్లా నాయకులు పోడిశెట్టి అశోక్,కాల్వ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుల చెంత ఆకుల నర్సన్న దంపతుల ప్రత్యేకపూజలు

11వ డివిజన్‌లోని పలు వినాయక మండపాల్లో పూజలు

అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న దంపతులు



**కరీంనగర్, సెప్టెంబర్21(సింగిడి):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని 11వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాల్లో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, కార్పొరేటర్ ఆకుల నర్మద దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్‌జీవోస్ కాలనీ శివాలయం, తులసినగర్, కట్టరాంపూర్, అయోధ్యనగర్, హ్యాపీ హోమ్స్ ప్రాంతాల్లోని గణనాథులను దర్శించుకుని, స్వామివారికి పూజలు, హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆకుల నర్సన్న దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆకుల నర్సన్న మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తున్నాయని అన్నారు. నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ ఆకుల నర్మద మాట్లాడుతూ, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ శాంతులు వెల్లివిరియాలని కోరుకున్నారు. 11వ డివిజన్‌లో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. యువత, ఉత్సవ నిర్వాహకులు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడం సంతోషకరమన్నారు.

## శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మానకొండూర్, సెప్టెంబర్ 21(సింగిడి):** మండల పరిధిలోని రంగపేట గ్రామంలో గణేష్ మహోత్సవాల సందర్భంగా శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని యువత అంతా ఒకటై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, స్వామివారి కృపతో గ్రామం అంతా సుఖసంతోషాలతో ఉండాలని ఈ



అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలకు, యువకులకు, భక్తులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని మహా అన్నదానం

ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి



**మానకొండూర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** మానకొండూర్ మండల పరిధిలోని రంగపేట గ్రామం ఎస్సీ కాలనీలో శ్రీ గణనాథుని నవరాత్రి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామిడి తిరుమల్ రెడ్డి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరిలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**కరీంనగర్, సెప్టెంబర్21(సింగిడి):** నగరంలోని 8వ డివిజన్ అల్గునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతిరోజూ వేదపండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామి ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొం టున్నారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న భక్తులు, దాతలు, కాలనీవాసులకు శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో యూత్ సభ్యులు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, ఐతం వెంకన్న, సల్ల మల్లేశం, రాజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మృత్యుంజయం, సిద్దయ్య, నర్సింగం, ముత్యం రెడ్డి, చిందం మల్లయ్య, నారాయణ, కరుణాకర్, శంకర్‌శర్మ, ఐతం మహేష్, చిందం సంపత్, స్వామి, కొట్టాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నారాయణపూర్‌కు న్యాయం జరిగేలా చూస్తాం

- ముంపు గ్రామంగా ప్రకటించే అంశాన్ని పరిశీలించాలి
- సాధ్యం కాకపోతే ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కల్పించాలి
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**కరీంనగర్, సెప్టెంబర్21(సింగిడి):** నారాయణపూర్ రిజర్వాయర్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నారాయణపూర్ గ్రామస్తులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. అప్పటివరకు గ్రామస్తులు సంయమనం పాటించాలని, ఆందోళన చెందవద్దని కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి నారాయణపూర్ గ్రామస్తులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రిజర్వాయర్ కారణంగా ఎదురవుతున్న సమస్యలు, భూసేకరణపై తమ అభ్యంతరాలను వివరించారు. వారి సమస్యలను కలెక్టర్ ఓపికగా విన్నారు. నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించే అంశంపై ప్రభుత్వానికి లేఖ రాయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. అది సాధ్యం కాని పక్షంలో గ్రామస్తులకు అనువైన ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమస్యను తాను పలుమార్లు శాసనసభలో ప్రస్తావించడంతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తాజాగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎవరికీ అన్యాయం చేయదని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**సమగ్ర నివేదికతో ప్రభుత్వానికి నివేదిస్తాం...**

రిజర్వాయర్ సర్వే ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను పరిశీలించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రెవెన్యూ, భూ సర్వే, నీటిపారుదల శాఖల నుంచి నివేదికలు తెప్పించి, కమిటీ ద్వారా గ్రామస్తుల సమస్యలను సమగ్రంగా పరిశీలిస్తామన్నారు. గ్రామానికి ఎంతమేర ముంపు ప్రభావం ఉంటుందో, ప్రజలకు కలిగే నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. పాక్షికంగా ముంపునకు గురయ్యే వారికి కూడా తగిన పరిహారం అందేలా ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. భూసేకరణకు గ్రామస్తులు సహకరించాలని, అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా సమర్పించాలని సూచించారు. వాటిపై విచారణ జరిపి న్యాయం చేస్తామని, గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో షర్మిల, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, గంగాధర తహసీల్దార్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై రాజకీయాలు తగవు

### నిమజ్జనానికి నీటి విడుదలపై బీజేపీ అనవసర రాద్ధాంతం చేస్తోంది

### డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్



**కరీంనగర్, సెప్టెంబర్21(సింగిడి):** వినాయక నిమజ్జన ఏర్పాట్ల విషయంలో బీజేపీ అనవసర రాజకీయాలకు తెరలేపడం సరికాదని డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్ అన్నారు. సోమవారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో గత కొన్నేళ్లుగా వినాయక నిమజ్జన ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని, నిమజ్జనానికి నీరు విడుదల చేయరంటూ బీజేపీ ఆందోళనలకు దిగడం సమంజసం కాదన్నారు. నగరపాలక సంస్థ మేయర్ బాధ్యతలు నిర్వహిస్తున్న బీజేపీ పండుగ ఏర్పాట్లలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి ధర్నాలు, ఆందోళనలతో అనవసర ఉద్రిక్తతలకు కారణమవుతోందని విమర్శించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లకు ప్రభుత్వం ఏటా నిధులు కేటాయించడంతో పాటు ఎస్సారెస్పీ నీటి విడుదలకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఎస్సారెస్పీ నీటి విడుదల కోసం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి చర్యలు చేపట్టారని తెలిపారు. నీటి విడుదల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత దాని క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు బీజేపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని రమేశ్ ఆరోపించారు. పవిత్రమైన పండుగలను రాజకీయాలకు ఉపయోగించుకోవడం తగదని, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా సహకరించాలని సూచించారు.

## గాంధీనగర్‌లో భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలు

### ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి





**గోదావరిఖని, సెప్టెంబర్ 21 (సింగిడి):** గోదావరిఖని 36వ డివిజన్ గాంధీనగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు, స్థానిక ప్రజల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకుడు సీహెచ్ ఉపేందర్, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ శైలజ, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్‌కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదానంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో గాంధీనగర్‌లో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం వెల్లివిరిసింది.

**విగ్రహ దాతలకు ఘన సన్మానం**

వినాయక విగ్రహాన్ని అందించిన పిట్టల దేవేందర్, ప్రేమలతలను ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ పెద్దలు నెరువట్ల రాయమల్లు, కొంకటి లక్ష్మణ్, అల్లకొండ రాజయ్య, మైసమ్మ మొగిలి, శంకర్, గాంధీనగర్ యువజన నాయకులు కల్వల శ్రీనివాస్, కొంకటి వెంకటేష్, కాల్వల శ్రీకాంత్, శనగారపు వెంకటేష్, పిట్టల రమేష్, కొంకటి పూలే బాబు, కొండ సురేష్, బుర్గి వంశీకృష్ణ, కిషన్ తదితరులతో పాటు మహిళలు, యువజన నాయకులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. వెంకటేష్, కాల్వల శ్రీకాంత్, శనగారపు వెంకటేష్, పిట్టల రమేష్, కొంకటి పూలే బాబు, కొండ సురేష్, బుర్గి వంశీకృష్ణ, కిషన్ తదితరులతో పాటు మహిళలు, యువజన నాయకులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. వినాయక నామస్మరణలు, భక్తుల సందడితో గాంధీనగర్ ప్రాంతం ఉత్సాహభరితంగా మారింది. నిర్వాహకులు ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రత్యక్ష పరిష్కారానికి రంగం సిద్ధం!

### అంతర్గాంలో రేపు సీజీఆర్ఎఫ్-1 లోకల్ కోర్టు..

### వినియోగదారులకు కీలక అవకాశం

### విద్యుత్ బిల్లులు, సరఫరా, వోల్టేజీ హెచ్చుతగ్గులు తదితర సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ



**అంతర్గాం, సెప్టెంబర్ 21 (సింగిడి):** విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసింది. అంతర్గాంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం వద్ద మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక లోకల్ కోర్టు నిర్వహించనున్నారు. సీజీఆర్ఎఫ్-1 చైర్‌పర్సన్ కె. మాధవరావు ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు పొందేందుకు ఈ వేదిక అవకాశం కల్పించనుంది.

**పలు సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ**

విద్యుత్ బిల్లుల్లో తప్పులు, సరఫరాలో అంతరాయాలు, వోల్టేజీ హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన ఇబ్బందులు, ఇతర విద్యుత్ సేవల సమస్యలను వినియోగదారులు ఈ లోకల్ కోర్టు దృష్టికి తీసుకురావచ్చని అధికారులు తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

**నాలుగు సెక్షన్ల వినియోగదారులకు అవకాశం**

అంతర్గాం, పాలకుర్తి, రామగుండం, మేడిపల్లి (ఎన్టీపీసీ) సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీజీఆర్ఎఫ్-1 చైర్‌పర్సన్ కె. మాధవరావు కోరారు. సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన ఆధార పత్రాలతో హాజరై తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకుని.. ప్రజల కష్టాలు తెలుసుకుని..!



- బీసీ ముద్దుబిడ్డ కొలిపాక శ్రీనివాస్ గ్రామాల పర్యటన
- గణనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు.. ప్రజల సమస్యలపై ఆరా



**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (సింగిడి):** ప్రజలే కేంద్రంగా.. ప్రజా సమస్యలే అజెండాగా.. గ్రామాల బాట పట్టిన బీసీ ముద్దుబిడ్డ కొలిపాక శ్రీనివాస్ ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి.. అక్కడ కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని.. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

**భక్తితో గణనాథుడికి పూజలు.. ప్రజలతో ఆత్మీయ పలకరింపులు**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను సందర్శించిన శ్రీనివాస్.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి మధ్య కొంతసేపు గడిపారు. చిన్నా.. పెద్దా అనే తేడా లేకుండా అందరినీ కలుసుకుంటూ స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు.

**ప్రజల మధ్యే కూర్చొని.. సమస్యలను వింటూ..**

గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా ప్రజల మంచి--చెడులు, కుటుంబ పరిస్థితులు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, ఇతర ఇబ్బందులపై శ్రీనివాస్ ఆరా తీశారు. ప్రజలు చెప్పే ప్రతి అంశాన్ని ఓపికగా వింటూ.. వారి సమస్యల తీవ్రతను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రజలతో కలిసి కూర్చొని వారి మాటలను శ్రద్ధగా వినడం.. క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా పరిశీలించడం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మరింత లోతుగా తెలుసుకునే ప్రయత్నం చేశారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా**

ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను కేవలం వినడంతోనే పరిమితం కాకుండా.. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ భరోసా కల్పించారు. ప్రజలకు అవసరమైన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు.. సాధ్యమైన పరిష్కారాల కోసం కృషి చేస్తానని తెలిపారు.

**గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా.. ప్రజలతో నిరంతర అనుసంధానం**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడం.. వారి అవసరాలను అర్థం చేసుకోవడం.. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండటమే తన పర్యటనల ప్రధాన ఉద్దేశమని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు.

**ప్రజల మధ్య.. ప్రజల కోసం.. ప్రజలతో కలిసి..**

ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ.. గ్రామాల్లో ప్రతి వర్గంతో మమేకమవుతూ కొలిపాక శ్రీనివాస్ కొనసాగిస్తున్న పర్యటనలు స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పండుగ వేళ భక్తి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు.. అదే సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ గ్రామాల బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. "ప్రజల మధ్య ఉండాలి.. ప్రజల మాట వినాలి.. వారి సమస్యలకు అండగా నిలవాలి" అనే ఆలోచనతో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో అనుబంధాన్ని పెంచుకుంటూ కొలిపాక శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారు.

## సింగరేణి కార్మికుల హక్కులను కాలరాయొద్దు..!

- పట్టాలపై రాజకీయాలు కాదు.. అర్హులందరికీ న్యాయం చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్ మండిపాటు..
- సింగరేణి వ్యవహారాలపై సమగ్ర విచారణకు డిమాండ్




**గోదావరిఖని, సెప్టెంబర్ 21 (సింగిడి):** సింగరేణి కార్మికుల హక్కులు, ఇళ్ల స్థలాల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదని మాజీ మంత్రి, టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కార్మికుల సంక్షేమం, సింగరేణి సంస్థ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో టిబిజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

**కార్మికుల ఇళ్ల సమస్యకు కేసీఆర్ హయాంలోనే పరిష్కారానికి బాటలు**

సింగరేణి ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నివాసముంటున్న కార్మికులు, స్థానిక ప్రజలకు ఇళ్ల స్థలాలపై హక్కులు కల్పించే దిశగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జీవో నంబర్ 76, జీవో నంబర్ 29 ద్వారా వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. సుమారు 30 వేల మందికి ఇళ్ల స్థలాలపై హక్కులు కల్పించినట్లు పేర్కొంటూ, గతంలో చేపట్టిన ప్రక్రియను ప్రస్తుత ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించాలని కోరారు.

**సింగరేణి వ్యవహారాలపై విచారణ జరిపించాలి**

సింగరేణి సంస్థకు సంబంధించిన సోలార్ టెండర్లు, ఓబీ కాంట్రాక్టులు, బొగ్గు నిల్వల అంశాల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ కొప్పుల ఈశ్వర్ ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అవసరమైతే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి మెడికల్ బోర్డుల పనితీరుపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు.

**అర్హులైన ప్రతి కుటుంబానికీ పట్టాలు అందించాలి**

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. విట్టల్‌నగర్, 18 ఇంక్లైన్ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు సింగరేణి భూములపై హక్కులు కల్పించే ప్రక్రియను గతంలో ముందుకు తీసుకెళ్లామని గుర్తుచేశారు. నిర్ణీత నిబంధనల ప్రకారం దరఖాస్తులు చేసుకుని, రుసుములు చెల్లించిన అర్హులైన వారికి పట్టాలు అందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**పేదల ఇళ్లపై చర్యలు.. పట్టాలపై హామీలు ఎలా?**

ఒకవైపు పేదలు, చిన్న వ్యాపారుల ఇళ్లు, వ్యాపార స్థలాలపై చర్యలు తీసుకుంటూ.. మరోవైపు కొత్తగా పట్టాలు అందిస్తామని హామీలు ఇవ్వడం విరుద్ధమైన విధానమని కోరుకంటి చందర్ విమర్శించారు. సింగరేణి ప్రాంత ప్రజల ఇళ్ల సమస్యలు, కార్మికుల హక్కులపై ప్రభుత్వం సమగ్ర విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, పేదల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు. సమావేశానికి భారీగా హాజరైన నాయకులు, ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, టిబిజికేఎస్ ప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీల అమలుపై సమాధానం చెప్పండి.. ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టొద్దు!

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్‌రెడ్డి ధ్వజం




**గోదావరిఖని, సెప్టెంబర్ 21 (సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రాజకీయ వివాదాలను తెరపైకి తెస్తూ కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన ప్రభుత్వం, అసలు అంశాల నుంచి దృష్టి మరల్చే రాజకీయాలకు తెరలేపుతోందని ఆరోపించారు. హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీష్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజల సంక్షేమం, కార్మికుల హక్కులు, భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

**టీషర్టుల వివాదంపై ప్రభుత్వ వైఖరి ఏంటి?**

ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్లిన సందర్భంలో మార్షల్స్ అడ్డుకున్నారని హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ నాయకులు టీషర్టులతో నిరసన తెలిపినప్పుడు ఒక విధంగా, తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విషయంలో మరో విధంగా వ్యవహరించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం వివరించాలని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని సూచించారు.

**కేసీఆర్ భూములపై ఆరోపణలకు ఆధారాలేంటి?**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భూములకు సంబంధించి గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలకు, తాజాగా అసెంబ్లీలో వెల్లడించిన వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయని హరీష్‌రెడ్డి అన్నారు. భూముల విస్తీర్ణంపై భిన్నమైన ప్రకటనలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. దళితుల పేరుతో ఉన్న అసైన్డ్ భూముల అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం తగదని వ్యాఖ్యానించారు. భూ వ్యవహారాలపై పారదర్శకతతో కూడిన వివరణ ఇవ్వాలని కోరారు.

**జీవో 22ఏపై సింగరేణి ప్రాంత ప్రజలకు స్పష్టత ఇవ్వాలి**

సింగరేణి ప్రాంత ప్రజలు, కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని హరీష్‌రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికులు, ప్రజలు సింగరేణి భూముల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు వీలుగా జీవో 76ను తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 22ఏతో భూముల హక్కుదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు.

**ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

రాష్ట్రంలో భూవ్యవహారాలు, రియల్ ఎస్టేట్ అంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పలు అనుమానాలకు తావిస్తోందని హరీష్‌రెడ్డి విమర్శించారు. ప్రజల భూములు, హక్కులకు సంబంధించిన నిర్ణయాల్లో పారదర్శకత పాటించాలని అన్నారు. రాజకీయ విమర్శలు, వివాదాల కంటే ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, కార్మికుల సమస్యల పరిష్కారం, భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్లు ఐత శివకుమార్, బక్కి కిషన్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పశుపుల బాపు, మేకల రామస్వామి, బోట్ల పోషం, రొడ్డ సంపత్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, కదర్ల శ్రీధర్, కడమండ్ల శ్రీహరి, కంకర దేవేందర్, కొండా సురేష్, పోయిల రవి, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, సార్ల ఉదయ్, నెవూరి నరేష్, ములుగురి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా కొండూరి రవీందర్‌రావు బాధ్యతలు

### కోర్టు ఆదేశాల మేరకు తిరిగి బాధ్యతలు స్వీకరణ.. రైతుల సంక్షేమం

### బ్యాంక్ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తానన్న రవీందర్‌రావు






**కరీంనగర్, సెప్టెంబర్ 21 (సింగిడి):** కోర్టు ఆదేశాల మేరకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా కొండూరి రవీందర్‌రావు సోమవారం బ్యాంక్ కార్యాలయంలో తిరిగి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక పరిస్థితుల్లో తిరిగి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఎనిమిది లక్షలకు పైగా ఖాతాదారులు ఉన్న కేడీసీసీ బ్యాంక్‌లో ప్రస్తుతం సుమారు రూ. 3,500 కోట్ల వ్యాపారం జరుగుతోందని, రూ. 8,500 కోట్లకు చేరాల్సిన అవసరం ఉందన్నారు. తాను గతంలో చైర్మన్‌గా ఉన్న సమయంలో రూ. 70 కోట్లుగా ఉన్న బ్యాంక్ నిల్వలు రూ. 850 కోట్లకు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం తీసుకోకుండా ప్రజల నుంచి రూ. 3,500 కోట్ల డిపాజిట్లు సమీకరించినట్లు పేర్కొన్నారు. జీవో 598 ప్రకారం తమ పదవీకాలం కొనసాగుతున్నప్పటికీ 2025 డిసెంబర్ 19న పదవుల నుంచి తొలగించారని, అదే జీవో ప్రకారం సింగిల్‌విండో పాలకవర్గాలు బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు తాను తిరిగి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. రైతుల సంక్షేమంతో పాటు బ్యాంక్ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తానని రవీందర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉపాధ్యక్షుడు పింగిలి రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

### మానకొండూర్ చెరువు, చింతకుంట కెనాల్, కొత్తపల్లి చెరువుల్లో ఏర్పాట్ల పరిశీలన

### భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు



**కరీంనగర్, సెప్టెంబర్21(సింగిడి):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 23న నగరంలో నిర్వహించనున్న గణేష్ నిమజ్జన మహోత్సవానికి సంబంధించి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, నగర డిప్యూటీ మేయర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నిమజ్జన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మానకొండూర్ చెరువు, చింతకుంట కెనాల్, కొత్తపల్లి చెరువుల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, ప్రమాదాల నివారణకు నిపుణులైన ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. రాత్రివేళల్లో నిమజ్జనం సజావుగా సాగేందుకు నిమజ్జన ప్రాంతాలు, ప్రధాన రహదారుల వెంట నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు అదనపు ఎత్తైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఊరేగింపు మార్గాల్లో గుంతలను పూడ్చి, పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టి రహదారులను సుగమం చేయాలని నగరపాలక సంస్థ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు, ఎస్సారెస్పీ, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బంగాళాదుంప తొక్కలను పారేస్తున్నారా?



బంగాళాదుంప తొక్కలు కేవలం వ్యర్థం కాదు, ఇవి విటమిన్ సి, బి-కాంప్లెక్స్, ఐరన్, కాల్షియం, పొటాషియంలకు నిలయాలు. బంగాళాదుంప తొక్కల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. తద్వారా హార్ట్ ఎటాక్ వంటి గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. ఎముకలను బలోపేతం చేయడానికి కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వాటిలో కాల్షియం, ఎముక సాంద్రతను పెంచే అనేక ఖనిజాలు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడానికి, తొక్కలను తినడం లేదా తగిన విధంగా ఉపయోగించడం ఒక సహజ నివారణగా పనిచేస్తుంది.

**బరువు తగ్గడం:**
మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే, బంగాళాదుంప తొక్కలు సహాయపడతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం (ఫైబర్) మెటబాలిజంను వేగవంతం చేస్తుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి బరువు సులభంగా తగ్గుతారు. బంగాళాదుంప తొక్కలలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉంచడంలో సహాయపడుతుంది. తద్వారా ఆకలి బాధలను నివారించి, అధిక కేలరీల తీసుకోవడాన్ని అరికడుతుంది. ఇది మీ బరువును సులభంగా అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

**చర్మ సౌందర్యం:**
బంగాళాదుంప తొక్కలు చర్మ సమస్యలకు ఒక అద్భుతమైన సహజ నివారణ.



వాటిని ముఖానికి రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, ఇతర చర్మపు మచ్చల నుండి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ట్యాన్ లేదా నల్లని మచ్చలు ఉన్నచోట బంగాళాదుంప తొక్కలతో రుద్దడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తగ్గించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. తొక్కలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు చర్మాన్ని లోతుగా శుభ్రపరిచి, సహజమైన మెరుపును అందిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**తెల్ల జుట్టుకు చెక్:**
బంగాళాదుంప తొక్కలు జుట్టుకు ఒక వరం. వాటి రసాన్ని క్రమం తప్పకుండా తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలపడతాయి. ఇది జుట్టుకు సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. అన్నింటికన్నా ముఖ్యంగా, మీ జుట్టు చిన్న వయసులోనే నెరసిపోతుంటే, తొక్కలను మరిగించి మరిగించిన నీటితో తలస్నానం చేయడం వల్ల అది క్రమంగా సహజంగా నల్లబడుతుంది. బంగాళాదుంప తొక్కలను నీటిలో మరిగించి, ఆ నీటితో జుట్టును కడగడం వల్ల జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కూడా దృఢపరుస్తుంది.

**క్యాన్సర్ నిరోధక గుణాలు:**
బంగాళాదుంప తొక్కలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని కూడా నమ్ముతారు. వాటిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసే ఫైటోకెమికల్స్, క్లోరోజెనిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫైటోకెమికల్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**ఎలా ఉపయోగించాలి?:**
బంగాళాదుంపలను వండే ముందు ఉప్పు నీటితో శుభ్రంగా కడగాలి. తొక్కతో సహా కూరలు వండుకోవడం లేదా తొక్కలను ఓవెన్‌లో కాల్చి స్నాక్స్‌లా తీసుకోవడం వల్ల అందులోని విటమిన్లు వృథా కాకుండా ఉంటాయి. ప్రకృతి ప్రసాదించిన ప్రతి వస్తువులోనూ ఏదో ఒక గుణం ఉంటుంది. ఇకపై బంగాళాదుంప తొక్కలను పారేయకుండా మీ డైట్‌లో లేదా బ్యూటీ కేర్‌లో భాగం చేసుకోండి

# విటమిన్ సి వినియోగం... పలు విధ ప్రయోజనకరం

**ప్రతీ ఏటా ఏప్రిల్ 4న జాతీయ విటమిన్ సి దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఆరోగ్యానికి విటమిన్ సి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడం, దాని ఆరోగ్య ప్రయోజనాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఏర్పాటైంది. విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.**

విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి.

విటమిన్ సి యొక్క విస్తృత ప్రయోజనాలలో... రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగు పరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయ పడతాయి. అంతే కాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి.

కాలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కాలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయ పడుతుంది. రక్త నాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి.

విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని




పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగు పరచడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి.

వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది.

కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాస నాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది.

విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది.

విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ.

విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను మరియు కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది.

జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.


## కేవలం 15 రోజులు
# ఇలా చేస్తే షుగర్ మాయం..!

ఆధునిక వైద్య విజ్ఞానం ప్రకారం, టైప్ 2 షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ప్యాంక్రియాస్ లోపం కాదని, కేవలం 10-15% మాత్రమే. మిగిలిన 85-90% షుగర్‌కు కారణం శరీరంలో పేరుకుపోయిన అనవసర పదార్థాలు అని, ఇవి కణాలలో పేరుకుపోయి ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు దారితీస్తాయని తెలిపారు. ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను ఆహార నియమాల ద్వారా సరిదిద్దవచ్చని తెలుపుతున్నారు. షుగర్ అనేది భయంకరమైన భూతం కాదని, మనకుటుంబాలకే దానిని మన తెలుగు గడ్డ మీద నుంచి తరిమేయగలిగే సామర్థ్యం ఉందని తెలుపుతున్నారు వైద్యులు.

**నీటి చికిత్స:** నీటిని సరైన పద్ధతిలో, సరైన సమయంలో తాగడం షుగర్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉదయం నిద్రలేవగానే: రెండు గ్లాసుల నీళ్లు , ఒక గంట తర్వాత: మళ్ళీ రెండు గ్లాసుల నీళ్లు, భోజనానికి అరగంట ముందు: రెండు గ్లాసుల నీళ్లు, భోజనం తర్వాత ఒకటిన్నర గంట విరామం తీసుకుని: సాయంత్రం వరకు ప్రతి గంటకు ఒక గ్లాసు నీళ్లు, సాయంత్రం 5:30 గంటలకు: మరొకసారి రెండు గ్లాసుల నీళ్లుఈ పద్ధతిలో నీళ్లు తాగడం ద్వారా షుగర్ స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ప్రణాళిక సూచిస్తుంది.



**ఉదయం అల్పాహారం:**



మొలకలు తీసుకోవడం ఉత్తమం. మొలకలు తినడానికి అరగంట ముందు: ఒక గ్లాసు పుదీనా, కొత్తిమీర, తులసి ఆకు జ్యూస్‌లో అర చెంచా లేదా ఒక చెంచా తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. పుదీనా, కొత్తిమీర ఎక్కువగా, తులసి తక్కువగా ఉండాలి. ఇది ప్రకృతి సిద్ధమైన ఔషధం లాంటిదని పేర్కొనబడింది. మొలకలు సాధ్యం కాకపోతే, నూనెలో వేయించని ఇంటి టిఫిన్లు (ఇడ్లీ వంటివి) చేసుకోవచ్చు.

**మధ్యాహ్న భోజనం:**
50% కూర, 50% అన్నం నిష్పత్తిని పాటించాలి. అంటే, 100 గ్రాముల అన్నం తింటే 100 గ్రాముల కూర తీసుకోవాలి. ఆకుకూరలు లేదా మీకు నచ్చిన కూరగాయలను ఎంపిక చేసుకోవచ్చు. ఉప్పు, కారం, నూనె వినియోగాన్ని ప్రస్తుత వాడకంలో సగానికి తగ్గించాలి. మాంసాహారం, వేపుడు కూరలు, నిల్వ పచ్చళ్లకు దూరంగా ఉండాలి.

**సాయంత్రం పానీయం:**
సాయంత్రం 4:30 గంటలకు: ఒక గ్లాసు మునగాకు, కరివేపాకు జ్యూస్ తాగాలి. రాత్రి భోజనం: రాత్రిపూట కేవలం పండ్లను మాత్రమే తీసుకోవాలి. జామ, బొప్పాయి, పుచ్చకాయ, కీరదోస, కర్బూజా వంటి నీటి శాతం, పీచు పదార్థం ఎక్కువగా ఉండే పండ్లను ఎంపిక చేసుకోవాలి. షుగర్ ఉన్నవారు పండ్లు తినకూడదనే అపోహను తొలగించి, పొట్ట నిండా పండ్లు తినడం వల్ల షుగర్ తగ్గడమే తప్ప పెరిగే అవకాశం లేదని తెలుపుతున్నారు.



## ముగిసిన ఫార్మెక్సిల్
# చింతన్ శివిర్ సదస్సు
### ఫార్మాస్యూటికల్ నాణ్యత, విశ్వసనీయతలో ప్రపంచ ప్రమాణంగా నిలవడమే భారతదేశ లక్ష్యం

**హైదరాబాద్, (సింగిడి):** భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో, ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్), ఫార్మాస్యూటికల్ రంగంపై నిర్వహించిన చింతన్ శివిర్ నేడు హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. చండీగఢ్ , అహ్మదాబాద్‌లలో విజయవంతంగా జరిగిన చర్చల పరంపరకు కొనసాగింపుగా ఈ కార్యక్రమం జరిగింది. కేంద్ర వాణిజ్య , పరిశ్రమల విభాగపు వాణిజ్య కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్, ఐఏఎస్ అధ్యక్షతన ప్రారంభ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నిరంతర విధానపరమైన మద్దతు, నియంత్రణల సమన్వయం, డిజిటల్ పరివర్తన ద్వారా ప్రపంచ ఫార్మాస్యూటికల్ ఎగుమతులలో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న, భౌగోళికంగా చైతన్యవంతమైన ప్రపంచ వాతావరణంలో ప్రభుత్వంతో సహకారాన్ని పెంపొందించుకోవడం, సరఫరా చైన్ పై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకోవడం ద్వారా భారతదేశ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ తన ప్రపంచ నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశం తన జెనరిక్ వారసత్వాన్ని అధిగమిస్తున్న తరుణంలో, ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణల తదుపరి దశకు నాయకత్వం వహించడానికి, తద్వారా పటిష్టమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న, ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన ఆరోగ్య సంరక్షణ శక్తిగా తన పాత్రను బలోపేతం చేసుకోవడానికి ఒక గణనీయమైన అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. భారతదేశ ప్రగతి పథం, దీర్ఘకాలిక జాతీయ ప్రాధాన్యతలపై చర్చించడానికి మన గౌరవనీయ ప్రధానమంత్రి సంప్రదాయబద్ధంగా చింతన్ శిబిరాలను నిర్వహిస్తున్నారని చెబుతూ, ఆ స్ఫూర్తితోనే తాము భారతదేశ వృద్ధిని ముందుకు నడిపించడంలో ఔషధ రంగం పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించి ఈ సదస్సు చేశామన్నారు. "సరఫరా చైన్‌లో ఒత్తిడి, భౌగోళిక రాజకీయ అవాంతరాలు వంటి ప్రస్తుత సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ ఎగుమతి రంగం సానుకూల వృద్ధి ధోరణులతో




పటిష్టంగా నిలబడింద"ని ఫార్మెక్సిల్ ఛైర్మన్ శ్రీ నమిత్ జోషి చెప్పారు. ఈ చింతన్ శివిర్ తాము దృష్టి కేంద్రీకరించిన, ముందుచూపుతో కూడిన సంభాషణలకు ఒక వేదికను అందించిందన్న ఆయన, ఇక్కడ తాము రాబోయే సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికపై చర్చించామని వెల్లడించారు. "భారత ఫార్మాస్యూటికల్ ఎగుమతులు ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నాటికి దాదాపు 28.29 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, గత ఏడాదితో పోలిస్తే 5.6% వృద్ధిని నమోదు చేశాయి. సుమారు 60 బిలియన్ డాలర్ల విలువైన ఈ రంగం, 2030 నాటికి 130 బిలియన్ డాలర్లకు చేరుకుంటుం దని అంచనా. అంతర్జాతీయంగా సవాళ్లు ఉన్నప్పటికీ, ఫార్మాస్యూటికల్ ఎగుమతులు బలమైన వృద్ధిని కొనసాగించాయి" అని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజా భాను అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉన్న కీలక రంగాలపై ప్రత్యేక సెషన్‌లు కూడా జరిగాయి. వీటిలో 'ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ వ్యవహారాలలో ప్రపంచ సామరస్యంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ పరివర్తన ప్రభావం' అనే అంశంపై సెషన్ జరిగింది. ఈ సెషన్లలో ఏఐ, డిజిటల్ సాధనాలు నియంత్రణ ప్రక్రియలను ఎలా క్రమబద్ధీకరించ గలవు, నిబంధనల ఆచరణను ఎలా పెంచగలవు, భారతదేశం విస్తృత మార్కెట్ ప్రవేశానికి ఎలా మద్దతు ఇవ్వగలవు అనే విషయాలను పరిశ్రమ నిపుణులు అన్వేషించారు. ప్రపంచ మార్కెట్ల కోసం ఎంఎస్‌ఎంఈలకు సాధికారత కల్పించడంలో ఎగుమతి ప్రోత్సాహక మిషన్ పాత్ర, ఫార్మా ఎగుమతులను పెంచడానికి భారతదేశం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల సమర్థవంతమైన వినియోగం, విదేశీ మార్కెట్లను అన్వేషించడానికి ట్రేడ్ కనెక్ట్ ఇ-ప్లాట్‌ఫారమ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయి. ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల గొప్ప వారసత్వంతో భారతదేశ మొత్తం ఫార్మాస్యూటికల్ ఉత్పత్తి, ఎగుమతులలో గణనీయమైన వాటాను హైదరాబాద్ నగరం కలిగి ఉంది. ఈ నగరం యొక్క పటిష్టమైన నియంత్రణ వ్యవస్థలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, వ్యూహాత్మక ప్రాంతం కావటం వంటి అంశాలు బల్క్ డ్రగ్స్, బయోసిమిలార్స్ జెనరిక్స్ రంగాలలో ఔషధాల తయారీలో ప్రపంచ అగ్రగామిగా ఎదిగేందుకు దోహదపడ్డాయి. భారతదేశ ఫార్మాస్యూటికల్ ఎగుమతి వ్యూహాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా, హైదరాబాద్ చింతన్ శివిర్‌లో నియంత్రణ సంస్థల సీనియర్ ప్రతినిధులు, పరిశ్రమ నాయకులు , మార్కెట్ నిపుణులతో ఆసక్తికరమైన చర్చలు కూడా జరిగాయి. ఈ సమావేశాలు భారతదేశ నియంత్రణ వ్యవస్థలను నిరంతరం ఆధునీకరించడం, విధానపరమైన అవరోధాలను తగ్గించడం, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆవిష్కరణలను బలోపేతం చేయడం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పాయి. భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక ఎగుమతి వృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం పరిశ్రమల మధ్య నిరంతర సహకారం కీలకం అని ఫార్మాస్యూటికల్ రంగంలోని భాగస్వాములందరూ అంగీకరించడంతో హైదరాబాద్‌లో జరిగిన చింతన్ శివిర్ విజయవంతంగా ముగిసింది.

## వార్ ఎఫెక్ట్
## ఆరునెలల గరిష్ఠస్థాయికి
# ఆహార ధరలు



ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం అంతర్జాతీయ ఆహార మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చమురు ధరల పెరుగుదల, ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను ఒత్తిళ్లకు గురిచేస్తున్నాయి. ఈ ప్రభావంతో అంతర్జాతీయ ఆహార ధరల సూచీ ఆరునెలల గరిష్ఠ స్థాయికి చేరింది. దీనిపై ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది.

**నివేదిక ప్రకారం..**
అంతర్జాతీయ ఆహార ధరలు ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో 2.4 శాతం పెరిగి, 128.5 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరాయి. గతేడాదితో పోలిస్తే 1 శాతం అధికం. నెలవారీ ప్రాతిపదికన వంట నూనెల ధరలు 5.1 శాతం, చక్కెర ధరలు 7.2 శాతం పెరిగాయి. గోధుమల ధరలు కూడా 4.3 శాతం మేర పెరిగాయి. ఎరువులు, మొక్కజొన్న ధరలు భారమయ్యాయి. ఇథనాల్‌కు డిమాండ్ పెరిగింది. యుద్ధం ప్రభావంతో సామాన్యులకు ఊరటనిచ్చేలా బియ్యం ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం. పశ్చిమాసియా సంక్షోభం వల్ల చమురు ధరలు పెరగడం, రవాణా వ్యవస్థలో అంతరాయం ఏర్పడటమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉత్పత్తిపై ప్రభావం పడుతోందన్నారు. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లు ద్రవ్యోల్బణం ఒత్తిళ్లకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం




ఇలాగే కొనసాగితే సరఫరా గొలుసు దెబ్బతిని, ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.

### బ్యారెల్ చమురు 100 డాలర్లు కొనసాగితే
# వడ్డీ రేట్ల పెంపు తప్పదు
## హెచ్‌ఎస్‌బీసీ

ముడిచమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల పైన ఎక్కువకాలం కొనసాగితే, దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గరిష్ఠ లక్ష్య పరిమితి 6 శాతాన్ని దాటుతుం దని, ఫలితంగా వడ్డీ రేట్ల పెంపు అనివార్యమవుతుం దని విదేశీ బ్రోకరేజీ సంస్థ హెచ్‌ఎస్‌బీసీ అంచనా వేసింది. ముడి చమురు ధరల సగటు బ్యారెల్‌కు 100 డాలర్ల దిగువన ఉంటే, భారత్‌లో వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6% లోపే ఉంటుందని హెచ్‌ఎస్ బీసీ ఆర్థికవేత్తలు తమ గణాంకాల ఆధారంగా పేర్కొన్నారు. ముడిచమురు ధర దీర్ఘకాలం పాటు 100 డాలర్లపైనే కొనసాగితే మాత్రం ద్రవ్యోల్బణం 6 శాతాన్ని అధిగమించి, కచ్చితంగా వడ్డీ రేట్ల పెంపునకు దారితీస్తుందని వారు విశ్లేషించారు. మార్చి నెలలో బ్రెంట్ ముడిచమురు సగటు ధర 100 డాలర్లుగా నమోదు కావడం తో ప్రస్తుతం మనం ఒక 'కూడలి' వద్ద ఉన్నా మని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.


ఈనెల 6-8 వరకు ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష జరగనుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరీ క్షీణించకుండా కాపాడేందుకు.. వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఒక సాధనంగా వినియోగిస్తుందా అన్న ఊహాగానాల మధ్య హెచ్‌ఎస్‌బీసీ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. 'చమురు ధరల పెరుగుదల వల్ల, వృద్ధిపై ప్రతికూల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు, రూపాయి రక్షణ కోసం వడ్డీ రేట్లను పెంచడం చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతుంది' అని నివేదిక స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్య పరపతి, ఆర్థిక విధానాల పరంగా తటస్థ వైఖరి అవలంబించడమే మేలని హెచ్‌ఎస్‌బీసీ ఆర్థికవేత్తలు సూచించారు. మార్కెట్లో సరఫరా వ్యవస్థలు ఇంకా పూర్తిగా మెరుగుపడనందున, డిమాండ్‌ను పెంచే ప్రయత్నాలు చేస్తే, అది మళ్లీ ద్రవ్యోల్బణానికే దారి తీస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక లోటును 2025-26 ఆర్థిక సంవత్సరం స్థాయిలకు దగ్గరగా ఉంచాలని, లోటును కట్టడి చేసేందుకు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాలని సూచించారు. ద్రవ్యవిధానం వైపు చూస్తే, ప్రస్తు తం ఉన్న సరళమైన విధానం.. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో ఉండేలా అనుమతిస్తుం దని వివరించారు. అయితే ఇంధన సంక్షోభం మరి కొన్ని వారాల పాటు కొనసాగితే, ద్రవ్యోల్బణాన్ని మించి, వృద్ధి క్షీణత ముప్పు తీవ్రంగా మారొచ్చని హెచ్‌ఎస్‌బీసీ అంచనా వేసింది.

### రిటైర్మెంట్ టైమ్‌లో రూ.2 కోట్లు
# పొందాలనుకుంటున్నారా?

పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితం గడపాలని ప్రతి ఉద్యోగి కలగంటాడు. ఈ నేపథ్యంలో రూ.2 కోట్ల రిటైర్మెంట్ నిధి అనేది చాలా మందికి సాధారణ లక్ష్యంగా మారింది.

అయితే కేవలం బ్యాంకులో డబ్బు పొదుపు చేయడం ద్వారా ఈ లక్ష్యం సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక, క్రమబద్ధమైన పెట్టుబడులు, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న వ్యూహం అవసరం. ప్రస్తుతం నెలకు రూ.50,000తో కుటుంబ ఖర్చులు నిర్వహించగలిగినా, వచ్చే 20 సంవత్సరాల్లో అదే జీవనశైలి కొనసాగించాలంటే మరింత పెద్ద నిధి అవసరం అవుతుంది. ద్రవ్యోల్బణం కారణంగా వస్తువుల ధరలు పెరుగుతుండటంతో, ఈ రోజు సరిపడే మొత్తం భవిష్యత్తులో తక్కువగా మారే అవకాశం ఉంది. అందుకే త్వరగా పెట్టుబడులు ప్రారంభించడం కీలకం.

ముఖ్యంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు (సిప్‌లు) దీర్ఘకాలంలో కాంపౌండింగ్ ద్వారా పెద్ద మొత్తాన్ని సృష్టించడంలో సహాయపడతాయి. పెట్టుబడుల విషయంలో ఒకే మార్గాన్ని ఎంచుకోవడం ప్రమాదకరం. కేవలం సురక్షిత మార్గాలైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా పూర్తిగా స్టాక్ మార్కెట్‌పై ఆధారపడటం రెండూ రిస్క్‌ను పెంచుతాయి. అందుకే పెట్టుబడులను విభజించడం ముఖ్యమైనది. ఈక్విటీ, డెట్, ఇతర సురక్షిత ఆస్తుల మధ్య




సమతుల్యత ఉండేలా పోర్ట్‌ఫోలియోను రూపొందించుకోవాలి. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

మరోవైపు స్టాక్ మార్కెట్ స్థిరంగా ఉండదు. పదవీ విరమణకు సమీపంలో మార్కెట్ పడిపోతే, పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఉదాహరణకు 30 శాతం పతనం జరిగితే రూ.2 కోట్ల నిధి రూ.1.6 కోట్లకు తగ్గిపోవచ్చు. ఈ రిస్క్‌ను తగ్గించేందుకు వయసు పెరుగుతున్న కొద్దీ ఈక్విటీ పెట్టుబడులను తగ్గించి, డెట్ ఫండ్‌లు లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వాటాను పెంచడం అవసరం. నిపుణుల ప్రకారం ద్రవ్యోల్బణాన్ని పట్టించుకోకపోవడం, మొత్తం డబ్బును ఒకే ఆస్తి వర్గంలో పెట్టడం, పెట్టుబడులను సమీక్షించకపోవడం వంటి పొరపాట్లు రిటైర్మెంట్ ప్రణాళికను దెబ్బతీస్తాయి. సరైన క్రమశిక్షణతో, ముందస్తు ప్రణాళికతో పెట్టుబడులు కొనసాగిస్తే, 20 ఏళ్లలో రూ.2 కోట్ల నిధి నిర్మించడం సాధ్యమేనని వారు సూచిస్తున్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగు ఓ విజయం
Singidi
మంగళవారం
22-9-2026

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యాంకర్ నటి రశ్మిగౌతమ్ ప్రత్యేకపూజలు



**ఆర్మూర్,(సింగిడి):** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ లోని శ్రీ లింబాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి సోమవారం యాంకర్, నటి రష్మి గౌతమ్ సందర్శించి ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. లింబాద్రి గుట్టపై శ్రీలక్ష్మి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో పూజారులు ప్రణీత్ పంతులు, విష్ణు పంతులు, నరసయ్య పంతులు, నారాయణ పంతులు యాంకర్,నటి రష్మిక గౌతమ్ ఆలయ దర్శనానికివిచ్చేసిన నేపథ్యంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, శట గోపంతో వేద పండితులు నటి రష్మిక గౌతమ్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రష్మిక గౌతమ్ ఆలయానికి విచ్చేసిన భక్తులతో ఆప్యాయంగా కొద్దిసేపు ముచ్చటించి గడిపారు. అనంతరం వేద పండితులను ఆలయ విశిష్టత, ఆలయ మహిమ, భక్తి భావంతో అడిగి తెలుసుకున్నారు. యాంకర్, నటి రష్మిక గౌతమ్ తో విచ్చేసిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు యాంకర్ నటి, రష్మిక గౌతమ్ కు యోగేశ్వర నరసయ్య, చింటూ, చందు, సురేష్ పలువురు పుష్పగుచ్చాలు అందించి, ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఫలాలు ఎస్సీ, ఎస్టీలకు దామాషా ప్రకారం అందాలి

సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల ప్రాంతాల్లోనే ఖర్చు చేయాలి: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**ఖమ్మం ప్రతినిధి, (సింగిడి):** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంపూర్ణంగా అందేలా అధికారులు చర్య లు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యు లు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి భూమి, సర్వీసెస్, అట్రాసిటీ కేసులపై అధికారు ల తో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వివరాలు, ఆయా వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అట్రాసిటీ కేసుల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఎస్సీ,ఎస్టీ యు వతకు స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకా శాలు కల్పించే రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని నవం బర్‌లో ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు చైర్మన్ తెలిపారు.

**గురుకులాల్లో మౌలిక వసతులు**

ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు, నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, మండల పరిషత్ సమావేశాల్లో స్థల సేకరణ, నిర్మాణాలపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కేటాయించిన నిధులను ఆయా వర్గాల నివాస ప్రాంతాలు, తండాలు, కాలనీల అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, మున్సిపాలిటీల పరిధిలోని పారిశుధ్య కార్మికులకు మెరుగైన సామాజిక భద్రత, సురక్షిత పని వాతావరణం కల్పించాలని, వారికి కోటి రూపాయల బీమా సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**అట్రాసిటీ కేసుల్లో త్వరగతిన న్యాయం**

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను త్వరగా పూర్తి చేసి బాధితులకు పరిహారం, న్యాయం అందేలా చూడాలని బక్కి వెంకటయ్య సూచించారు. ప్రతినెల విచారణలను నిర్వహించి సివిల్ రైట్స్ డే కార్యక్రమాలకు తహసీల్దార్లు, స్టేషన్ హౌస్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం జరగనున్న హైకోర్టు కమిటీ సమావేశం నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పెండింగ్ పరిహారం, అంతర్ కుల వివాహాల ప్రోత్సాహకాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కమిషన్‌కు అందించాలని అధికారులను ఆదేశించారు.

**అన్ని అంగన్వాడీలకు సొంత భవనాలు...**

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ... ఏ అంగన్వాడీ కేంద్రం కూడా ప్రైవేట్ భవనంలో కొనసాగకుండా సొంత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల డిమాండ్ మేరకు జిల్లాలో దాదాపు 494 విలేజ్ ఆర్గనైజేషన్ భవనాల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన కోటా ప్రకారం అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులో సంపూర్ణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 19 సంక్షేమ పాఠశాలలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కింద ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున లభించిన బడు పాఠశాలలకు మ్యాపింగ్ పూర్తి చేశామని, ప్రైవేట్ లేదా శిథిలావస్థలో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను ప్రాధాన్యత ప్రకారం అక్కడికి తరలిస్తామని కలెక్టర్ తెలిపారు. బోనకల్, రఘునాథపాలెం పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం నాటికి, మిగిలిన పాఠశాలలు వచ్చే ఏడాది డిసెంబర్ లేదా జనవరి నాటికి అందుబాటులోకి వస్తాయని వివరించారు.

**930మంది బాధితులకు రూ. 12.42కోట్ల పరిహారం...**

జిల్లాలో 797 కేసుల్లో 930 మంది బాధితులకు రూ. 12 కోట్ల 42 లక్షల 50 వేల పరిహారం మంజూరైందని, ఇప్పటివరకు రూ. 9 కోట్ల 5 లక్షలు చెల్లించినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన నిధులు అందిన వెంటనే బాధితులకు చెల్లిస్తామని చెప్పారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ జిల్లాలో 2017 నుంచి ఇప్పటివరకు 878 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 194 కేసులు తప్పుడు కేసులుగా తేలగా, 684 కేసుల్లో 653 కేసులకు ఛార్జిషీట్లు దాఖలు చేసినట్లు వివరించారు. ఎనిమిది కేసుల్లో శిక్షలు పడగా, మిగిలిన కేసులు విచారణదశల్లో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్, శిక్షణ సహాయ కలెక్టర్ షారన్ కుమార్, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కమిటీ అనధికార సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఏసీపీలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 58 దరఖాస్తులు..

కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ , (సింగిడి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను అధికారులు సత్వరం పరిష్కరించి, ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి చేస్వయ్య, దేవ సహాయంతో కలిసి కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు. సీఎం ప్రజావాణి ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాకు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖకు పంపించి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. స్వీకరించిన వినతులు, అర్జీలను సంబంధించి పురోగతి, పరిష్కార వివరాలను సంబంధిత అర్జీదారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని సమస్యలు పరిష్కరించడం సాధ్యం కాని సందర్భాల్లో అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ నివేదిక రూపొందించి, ఆ వివరాన్ని కూడా సంబంధిత అర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే

# ఉద్యమాలు తప్పవు..

అక్రిడిటేషన్, ఇళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
టీజేఏ నాయకులు అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు దస్తగిరి



**నాగర్‌కర్నూల్,(సింగిడి):** జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొం టున్న అక్రిడిటేషన్, ఇళ్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే జర్నలిస్టులను ఐక్యం చేసి ఉద్యమాలకు సిద్ధమవుతామని టీజేఏ నాయకులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు దస్తగిరి హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కు సమర్పించారు. దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడంతో సుమారు 250 మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నప్పటికీ సొంత ఇళ్లు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు హెల్త్ కార్డులు, రైల్వే పాసులు మంజూరు చేయాలని, గతంలో మాదిరిగా వన్‌బైథర్డ్ బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఉద్యమ కార్యాచరణ చేపడతామని దస్తగిరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్యామ్ సుందర్ శ్రీనివాస్ రెడ్డి విజయేందర్ రెడ్డి శేఖర్ శ్రావణ్ కుమార్ సతీష్ కుమార్ రుక్మద్దీన్ అవేజ్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజె వైద్యశిబిరం విజయవంతం

శిబిరాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,(సింగిడి)::** టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఖమ్మం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఖమ్మంలోని యశోద క్లీనిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్‌బాబాతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి డిపిఆర్‌ఓ ఎం.ఏ గౌస్, టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ప్రారంభం అనంతరం అదనపు కలెక్టర్ పరీక్షలు చేయించుకున్నారు. అనేక ఒత్తిడుల మధ్య పని చేస్తున్న జర్నలిస్టులకు ఇలాంటి వైద్య శిబిరాలు అవసరమని అభిప్రాయపడ్డారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్‌బాబా మాట్లాడుతూ అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి కారణవవుతున్న జర్నలిస్టుల తమ పని బాధ్యతల్లో పడి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉందని పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె, బోన్ పరీక్షలు, ఈసిజి, షుగర్, ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించారు. యశోద హాస్పటల్ సోమాజిగూడ వైద్యులు డాక్టర్ శ్రీ హర్ష జిఆర్, డాక్టర్ మురళీ, డాక్టర్ కీర్తి కృష్ణ వైద్యసేవలందించారు. జర్నలిస్టు కుటుంబ సభ్యులు విరివిగా పాల్గొని ఉచిత వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎం.భూపాల్, యూనియన్ రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మోహిద్దీన్, పసుపులేటి సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, నగర కమిటీ కోశాధికారి ఏలూరి వేణు, పలువురు జిల్లా, నగర, ప్రెస్‌క్లబ్ నాయకులతో పాటు యశోద క్లీనిక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**గద్వాల బ్యూరో (సింగిడి):** ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, అనా మిలిస్ జాబితాలో ఉన్న వారందరికి నోటీసులు ఇచ్చినం దున హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎర్రవల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఓటర్ల వద్ద అవసరమైన డాక్యు మెంట్లను మాత్రమే స్వీకరించాలని, కుల ధ్రువీకరణ పత్రాలు అవసరమైన వారికి వెంటనే మంజూరు చేయాల్సిందిగా ఆదేశించారు. రీ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా లైసెన్స్ సర్వేయర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నా రు. భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచిం చారు. ఈ పర్యటనలో తహసిల్దార్ నరేష్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

వరుస దొంగతనాలు చేస్తున్న

## వైర్ల కేసులో నిందితుడి అరెస్ట్



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి, ఊరుకొండ మండలాల పరిసర ప్రాంతాల్లో గత నెల రోజులుగా రైతుల వ్యవసాయ పొలాలను లక్ష్యంగా చేసుకుని బోరు మోటార్లు, కేబుల్ వైర్లను దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం రాత్రి సమయాల్లో వ్యవసా య పొలాల వద్దకు వెళ్లి బోరు మోటార్లు, కేబుల్ వైర్లను అపహరిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నేపాల్‌కు చెందిన కృష్ణ దామి అనే వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి ఒక బోరు మోటార్‌తో పాటు సుమారు 500 మీటర్ల కేబుల్ వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వ్యవసాయ పొలాల్లో వరుసగా బోరు మోటార్లు, కేబుల్ వైర్లు చోరీకి గురవుతుండ టంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. నిందితుడి అరెస్ట్‌తో చోరీ ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో, సి ఐ భీమ్ కుమార్, ఎస్ ఐ కురుమూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెండా గుడిని దర్శించుకున్న

# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి,(సింగిడి):** నగరంలోని జెండా బాలాజీ ఆలయాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితికి ముందు ఇందూరులో జెండా ఉత్సవాలు నిర్వహించడం సాంప్రదాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను జెండా జాతరలో పాల్గొంటున్నానని గుర్తు చేసుకున్నారు. జెండాను నగర పురవీధుల్లో శోభాయాత్రగా ఊరేగింపు తీయడం, బాలాజీ ఆలయంలో వారం రోజుల పాటు పూజించడం ఆనవాయితీ అన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న

## ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.



**గద్వాల బ్యూరో (సింగిడి):** ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బర్ధన్ దంపతులు సోమవారం ఆలంపూర్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలంపూర్ కు చేరుకున్న ఉత్తరాఖండ్ సిఎస్ దంపతులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆలయ అధికారులు మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చ కులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం లోకి మేళ తాళాలతో తీసుకెళ్లారు. ముందుగా సిఎస్ దంపతులు విఘ్నేశ్వ రుని దర్శించుకొని అనంతరం స్వామివారి అభిషేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు క్షేత్ర విశిష్టతను గురించి సిఎస్ దంపతులకు వివరించారు. వేద ఆశీర్వచనం చేసి స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు. పర్యటనలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ట్రైని డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్‌రెడ్డి,రాజ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తిరెడ్డి, ఆలంపూర్ తహసిల్దార్ ప్రభాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో ఘనంగా అన్నదానం



**ఖమ్మం, (సింగిడి):** ఖమ్మం నగర పరిధిలోని ఎనిమిదో డివిజన్ గోపాలపురంలో దేవభక్తిని కిషోర్ బాబు గృహంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి స్థానికంగా విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, ఆరో డివిజన్ మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, 14వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కురాకుల వలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భక్తితో నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.



అన్నదానం వంటి కార్యక్రమాలు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంతో పాటు, సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో 5డివిజన్ నాయకులు కోలేటి రాధాకృష్ణ, తొట్టి కొమరయ్య, 8 డివిజన్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, వాంకుడోత్ సురేష్ నాయక్, రాఘవేంద్రతోపాటు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్‌కు 1,180 క్వింటాళ్ల విత్తనాలు..

1,350 మంది రైతులకు లబ్ధి, ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి, (సింగిడి):** యాసంగి 2026–27 సీజన్‌కు సంబంధించి జాతీయ తినదగిన నూనెలు–నూనెగింజల మిషన్ పథకం కింద కల్వ కుర్తిలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విత్తనాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు రాయితీపై నాణ్యమైన వేరుశనగ విత్తనాలను అందజేశారు. యాసంగి సీజన్‌లో నూనెగింజల సాగును ప్రోత్సహించడం, పంట మార్పిడి విధానాన్ని రైతుల్లో ప్రోత్సహించడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ పథకం కింద కల్వకుర్తి ప్రాంతంలోని రైతులకు మొత్తం 1,180 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 1,350 మంది రైతులకు అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షవాజ్ ఖాన్, బ్లాక్ రైతు సలహా కమిటీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, కల్వకుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు మంజుల, మండల వ్యవసాయ అధికారి ఎస్. సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, కౌన్సిలర్లు ,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థ వ్యవసాయ నిపుణులు శ్రీకాంత్, సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకటేష్, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి నివాళులు





**నిజామాబాద్ ప్రతినిధి,(సింగిడి):** నగరంలోని వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ మహనీయుల పార్కులో గల కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు కార్య దీక్షా పరుడు గొప్ప ఉద్యమ నేత బిసి ముద్దుబిడ్డ అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కొరకు చేసిన త్యాగాలను మరువలేనివన్నారు. ఒక శాసనసభ్యుడిగా, శాసనసభ ఉపనేతగా, మంత్రిగా, ఈ రాష్ట్రానికి ఎన్నో సేవలందించి తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ వచ్చిన తర్వాతనే పదవులు తీసుకుంటానని శపథం చేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తొంభై ఏళ్ల వయసులో కూడా విశ్రాంతి తీసుకోకుండా బస్సు యాత్ర చేసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలంగాణ ఉద్యమ పాఠాలు నేర్పిన గొప్ప నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆనాడు స్వాతంత్రోద్యమంలో కానీ తెలంగాణ తొలి ఉద్యమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాలు పంచుకుని ముందు వరుసలో ఉండి ఉద్యమాన్ని నడిపిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ అని అన్నారు. తన ఇంటిని తెలంగాణ ఉద్యమాలకు పుట్టినిల్లుగా మార్చి ఎందరికో వేదికగా తన ఇంటిని మార్చిన గొప్ప మార్గదర్శి కొండాలక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేం దర్, కొట్టూర్ చంద్రకాంత్, బగ్గలి అజయ్, సాయి బసవ, కోడూరు స్వామి, గంగాధర్, అంకం రావు, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలి

మాజీ ఆర్మీ మైరాముడు
ఎంబీబీఎస్, హెచ్‌సీఎల్ టెక్‌బీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం
అభినందనలు తెలిపిన ప్రజాసంఘాల నాయకులు



**గద్వాల ప్రతినిధి, (సింగిడి):** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంతో పాటు మరో విద్యార్థి హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన సందర్భంగా మాజీ సైనికుడు ఇటిక్యాల మైరాముడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. పులికల్ ప్రభాకర్ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు సత్యాన్వేష్ (తండ్రి ప్రభాకర్), కళ్యాణ్ రాజ్ (తండ్రి రాజు), గీతిక (తండ్రి రమేష్), అలాగే హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన విద్యార్థి వి.సువాబన్ (తండ్రి వి. రాజు)లను మరియు వారి తల్లిదండ్రులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైరాముడు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దళితులు ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎంబీబీఎస్ సీట్లు సాధించడం విద్యార్థుల కష్టపడి చదివిన తీరుకు నిదర్శనమని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో వైద్యులుగా స్థిరపడిన అనంతరం సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన విద్యార్థి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో సొంతంగా కంపెనీలు స్థాపించే స్థాయికి చేరుకోవాలని మైరాముడు ఆకాంక్షించారు. కష్టపడి చదివి సీట్లు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు దిశానిర్దేశం చేస్తూ ఉన్నత విలువలతో ముందుకు సాగేలా ప్రోత్సహించిన ప్రజాసంఘాల నాయకులకు, ముఖ్యంగా మాజీ సైనికుడు మైరాముడుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విజయాన్ని గుర్తించి సన్మానించడం తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభుదాసు, అలెగ్జాండర్, ప్రసంగి, ఇమ్మానేలు, బుచ్చన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 32 ఫిర్యాదులు



**గద్వాల బ్యూరో (సింగిడి):** ప్రజావాణి కార్యక్రమా నికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగరావు లకు అందజేశారు. కాగా వచ్చిన అర్జీలు అన్నింటిని పెండింగ్ లో పెట్టకుండా నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం | Singidi | మంగళవారం 22-9-2026

## బాపూజీ ఆశయాలు.. త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### నగర మేయర్ కోలగాని శ్రీనివాస్



**కరీంనగర్, (సింగిడి):** స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుక లను కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎన్టీఆర్ చౌరస్తాలోని బాపూజీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామంతోపాటు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటం లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. బహుజనులు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు అనన్యసామాన్య మన్నారు. బాపూజీ ఆశయాలు, త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయక మని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేయర్ పిలుపుని చ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వాసాల రమేష్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, తెల్ల లక్ష్మి రమేష్, మాసం గణేష్, పాడిశెట్టి వసంత లక్ష్మి, భూమయ్య, చొప్పరి జయశ్రీ వేణు, వేముల కవిత చంద్రశేఖర్, పద్మశాలి సంఘం నాయకులు మెతుకు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలతో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా కొండూరి రవీందర్‌రావు బాధ్యతలు

### రైతుల సంక్షేమం, బ్యాంకు అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తా: కొండూరి రవీందర్‌రావు

**కరీంనగర్, (సింగిడి):** కోర్టు ఆదేశాల మేరకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా కొండూరి రవీందర్‌రావు సోమవారం బ్యాంక్ కార్యాలయంలో తిరిగి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక పరిస్థితు ల్లో తిరిగి బ్యాంక్ బాధ్యతలు చేపట్టానన్నారు. ఎనిమిది లక్షలకు పైగా ఖాతాదారులు ఉన్న కేడీసీసీ బ్యాంక్‌లో రూ. 8,500 కోట్ల వ్యాపారం జరగాల్సి ఉండగా, ప్రస్తుతం సుమారు రూ. 3,500 కోట్ల మేర వ్యాపారం మాత్రమే జరుగుతోందని తెలిపారు. గతంలో తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు రూ. 70 కోట్లుగా ఉన్న బ్యాంక్ నిల్వలు ప్రస్తుతం రూ. 850 కోట్లకు చేరాయని, ప్రభుత్వం నుంచి ఒక్క



రూపాయి కూడా తీసుకోకుండా ప్రజల నుంచి రూ. 3,500 కోట్ల డిపాజిట్లు సమీకరించామని పేర్కొన్నారు. జీవో 598 ప్రకారం తమ పదవీకాలం కొనసాగుతున్నప్పటికీ 2025 డిసెంబర్ 19న తమను పదవుల నుంచి తొలగించారని, అదే జీవో ప్రకారం ఇప్పుడు సింగిల్‌విండో పాలకవర్గం బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో తాను కూడా తిరిగి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణాధికారికి రూ. 10 లక్షలకు మించి రుణం మంజూరు చేసే అధికారం లేదని, రూ. 50 లక్షల రుణం కోసం ఓ యువతి జూన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, మంజూరు చేయలేదు, మేము బాధ్యతలు తీసుకొనేందుకు కోర్టు ఆదేశాలను అనుసరించి జిల్లా సహకార అధికారికి సమాచారం అందించిన విషయం తమ దృష్టికి తీసుకు రాలేదన్నారు. రైతుల సంక్షేమంతో పాటు బ్యాంక్ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తానని రవీందర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా తత్పరత చాటుకున్న పారమిత విద్యార్థులు

### వృద్ధాశ్రమం, అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులు, పుస్తకాలు, నగదు అందజేత



**కరీంనగర్, (సింగిడి)::** పద్మనగర్‌లోని పార మిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు సేవా కార్యక్రమాలతో తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాలలోని పారమిత సామాజిక బాధ్యతా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు నగరం లోని వృద్ధాశ్రమం, అనాథాశ్రమాలను సందర్శిం చారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరభద్ర వృద్ధాశ్రమం, ముకరం పురలోని 'కేర్ నియో హెల్పింగ్ హ్యాండ్స్' అనాథా శ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు వృద్ధులు, అనాథ పిల్ల లకు నిత్యా వసర సరుకులు, నోట్‌బుక్‌లు, రాత సామగ్రి, కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు విద్యార్థులను అభినందించారు. చిన్న వయసులోనే విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందడం అభినందనీయమని, ఇది ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు



**వెల్గటూర్, (సింగిడి):** మండల కేంద్రంలోని జగిత్యాల రోడ్ లోని వీరా నాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ప్రతీ ఏటా వీరా నాని యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జగిత్యాల రోడ్ లో వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి నవ రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వీరా నాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికి, చిరు జ్ఞాపికను అందజేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని అడ్లూరి కోరారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వీరా నాని యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

### శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను మార్చాలి
### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పిడిఎస్యు నాయకులు



**జమ్మికుంట (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని సొంత భవనం అందు బాటులో ఉన్నప్పటికీ, విద్యార్థులకు ప్రమా దకరంగా మారే అవకాశం ఉన్న అద్దె భవనంలో బీసీ హాస్టల్ నిర్వహి స్తున్న అంశంపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవా లని, సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్న వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు వినతి పత్రం ఇచ్చారు. పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో బీసీ హాస్టల్ కు సొంత భవనం ఉన్నప్పటికీ, విద్యార్థులను అద్దె భవనంలో ఉంచి హాస్టల్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఆ భవనంలో విద్యార్థులకు అవసరమైన వసతులు సక్రమంగా లేకపోవడంతో పాటు, భవనం పరిస్థితిపై విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోందని తెలిపారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి తగిన తనిఖీలు నిర్వహించకుండా హాస్టల్ కొనసాగించడం సరికాదని, సంబంధిత అధికారులు వెంటనే భవనాన్ని పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న అద్దె భవనాన్ని వెంటనే తనిఖీ ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సొంత భవనంలోనే హాస్టల్ నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా హాస్టల్ లోని సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేయాలన్నారు.. విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత వార్డెన్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో వార్డెన్స్ సమయపాలన పాటించడం లేదని, విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వార్డెన్స్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లోకిని రమేష్, జిల్లా నాయకులు పోడిశెట్టి అశోక్, కాల్వ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

### తెలంగాణ సాధనలో లక్ష్మణ్ పాత్ర కీలకం
### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్
### "కొండా"విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం



**జమ్మికుంట, (సింగిడి):** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ఎంతో మందికి ఆదర్శమని తన ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. పద్మశాలి కుల బంధువులతో తనకు విడదీయరని అనుబంధం ఉందని తను రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందడంలో పద్మశాలీల పాత్ర ఉందని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ప్రశాంత్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో వారికి అండగా ఉంటానని వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు. పద్మశాలి వాడలో ఒక కమాన్ నిర్మిస్తానని నూతన విగ్రహ ఏర్పాటు చేయడం తన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ చుంచు రమాదేవి మరో పద్మశాలి ముద్దుబిడ్డ దిడ్డి కోమల వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చెంచు రమాదేవి చింతల శ్రీనివాస్ రెడ్డి రాము తో పాటు నాయకులు చుంచు శివ ఉడుత రమేష్ మనోహర్ పరకాల వీరేశలింగం పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ (సింగిడి):** ప్రజావాణికి వచ్చే దరఖా స్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి, అశ్విని తానాజీ వాకడే, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్డీవో షర్మిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 145 దరఖాస్తులు అందగా, అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 37, కరీంనగర్ నగరపాలక సంస్థకు 32 దరఖాస్తులు వచ్చాయి. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలకు కాలువలోకి నీటిని విడుదల చేయాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, (సింగిడి):** గణేష్ నిమ జ్జన ఉత్సవాలను పురస్కరించుకుని ఎస్సారెస్పీ నుంచి చింతకుంట వరద కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'ఛలో చింతకుంట' కార్యక్రమం ఘనంగా జరిగింది. బీజేపీ జిల్లా శాఖ నాయకుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాద గిరి సునీల్ రావు పాల్గొని మాట్లాడారు. యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సమస్య పరిష్కారానికి ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. నగరంలో ప్రజలు చందాలు సమీకరించి తొమ్మిది రోజుల పాటు మండపాల్లో గణపతిని పూజించిన అనంతరం నిర్వహించే నిమజ్జన వేడుకలకు చింతకుంట వరద కాలువలో నీరు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో ప్రతి సంవత్సరం గణేష్ నిమజ్జనాల కోసం ఎస్సారెస్పీ నుంచి వరద కాలువకు నీటిని విడుదల చేసేవారని, ప్రస్తుతం నీటి నిల్వలు ఉన్న ప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకర మన్నారు. సుమారు అర టీఎంసీ నీటిని కాలువకు విడుదల చేస్తే పరివాహక ప్రాంత గ్రామాలతో పాటు కరీంనగర్ నగర ప్రజలు గణేష్ విగ్రహాలను ప్రశాంతంగా నిమజ్జనం చేసుకునే అవకాశం ఉం టుందని తెలిపారు. గణేష్ నవరాత్రులు, నిమజ్జన వేడుకలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పా ట్లు చేసినప్పటికీ నీటి విడుదల విషయంలో ప్రభు త్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరారని తెలిపారు. హిందువుల పండుగల విషయంలో ప్రభుత్వం వివక్ష చూపకుండా వెంటనే స్పందించి చింత కుంట వరద కాలువకు నీటిని విడుదల చేయాలని యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, బండారి వేణు, గాజ శివరాం, ఎన్నం ప్రకాష్, ఏపీపీ చంద్ర, చొప్పరి జయశ్రీ, బండ రమణారెడ్డి, సొగాని కొమురయ్య, సోమిడి వేణుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపీ పెరుగుతున్నా.. నర్సుల సంఖ్య పెరగదా?


### ఒక్క నర్సుతో వైద్య సేవలు ఎలా?



**మల్లాపూర్, (సింగిడి):** మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగు ణంగా వైద్య సిబ్బంది లేకపోవడంతో సేవలకు ఆటంకం కలుగుతోంది. ప్రతిరోజూ 100కు పైగా ఓపీ నమోదవుతున్నా, స్టాఫ్ నర్సు ఒక్కరే విధులు నిర్వహించాల్సి వస్తోంది. పీహెచ్‌సీలో ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కరే అందుబాటులో ఉండటంతో ఇంజెక్షన్లు, డ్రెస్సింగ్, గర్భిణుల పరీక్షలు, వ్యాక్సినేషన్ తదితర సేవలను సమయాని కి అందించడం కష్టంగా మారింది. సోమవారం 113 మంది ఓపీకి రావడంతో రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వచ్చిం ది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్యం కోసం పీహెచ్‌సీకి వస్తున్నారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది కొరతను వెంటనే పరిష్కరించి, అదనపు స్టాఫ్ నర్సులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యమే "సురక్ష "లక్ష్యం

### ఆరు సంవత్సరాల ప్రయాణంలో అలుపెరుగని సేవలు
### సురక్షితంగా 1500 డెలివరీలు
### రికార్డ్ సృష్టించిన డాక్టర్ కే స్వర్ణలత



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని సుర క్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారం భించి ఆరు సంవత్సరాల కాలంలో ఎంతోమంది తల్లుల జీవితాల్లో వెలు గులు నింపి పిల్లలు లేని తల్లులకు పిల్లలు కలిగేలా ప్రత్యేక వైద్యం అందించి 1500 డెలివరీలు విజయ వంతంగా పూర్తి చేసిన ఘనత సురక్ష ఆసుపత్రి డాక్టర్ కె స్వర్ణలత కు దక్కింది. ఆస్పత్రి ప్రారంభించి ఆరు సంవత్సరాలు ఆయన సందర్భంగా ఇప్పటివరకు 15 వందల డెలివరీ లను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించారు. జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రతినిత్యం సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వైద్యం కోసం ఎంతోమంది మహిళలు సురక్ష ఆసుపత్రికి రావడం జరుగుతుంది. 1500 కాన్పులు విజయవంతం చేసిన డాక్టర్ కే స్వర్ణలత మాట్లాడుతూ, ఆస్పత్రి ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తయిందని ఇప్పటివరకు విజయవంతంగా 1500 మంది తల్లులకు సంతానం కల గడం నా చేతుల మీదుగా వారికి వైద్యం అందించడం జీవితంలో మర్చిపోలేని ఒక అనుభూ తి అని తెలిపారు. తన వద్దకు చాలామంది మహిళలు సంతానం కలగడం లేదని వస్తుంటా రని వారికి ప్రత్యేకమైన చికిత్స అందించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించి సంతానం కలిగేలా వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. పిల్లలు లేని తల్లిదండ్రులకు సురక్షలో సుర క్షితమైన సంతాన సౌఫల్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి వారు పిల్లల కోసం కన్న కలలను నిజం చేస్తున్నామని తెలిపారు. మాపై నమ్మకంతో మా వద్దకు వస్తున్న మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం అని తెలిపారు. మాకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న ఆసుపత్రి సిబ్బందికి మాపై నమ్మకంతో వస్తున్న తల్లిదండ్రులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పాలకవర్గం, అధికారులు

### కెనాల్‌లో నీటి లభ్యతపై అధికారుల చర్చ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి



**జమ్మికుంట (సింగిడి):** గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వ హించనున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు నిమజ్జన ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవడంతో ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌లో ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవడంతో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిమజ్జనానికి అవసరమైన నీటిని అందుబాటు లోకి తీసుకురావడంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. కెనాల్‌లో నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఆ నీరు హుజురాబాద్ నిమజ్జన ప్రాంతం వరకు చేరుతుందా లేదా అనే అంశంపై కొంత సందిగ్ధత నెలకొంది. ఒకవేళ కెనాల్‌లోకి నీరు చేరకపోతే ప్రత్యామ్నాయంగా ఇసుక బస్తా లతో నీటిని నిల్వ చేసి గణనాథుల నిమజ్జనానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ మాధవి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి




**నారాయణపేట (సింగిడి):** పెండింగ్‌లో ఉన్న కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డికి తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో వినతిపత్రం ఇచ్చారు. కేజీబీవీ ఉపా ధ్యాయి నీలకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని ప్రతి సంవత్స రము ఆటోమే టిగ్గా రెన్యువల్ కావాల ని, సమ్మె కాలానికి సంబం ధించిన 29 రోజుల జీతం కూడా వెంటనే చెల్లించాలని కోరారు. నారాయ ణపేట జిల్లాలో 13 మంది ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న జీతాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. డిఈఓ కార్యాలయంలో కేడర్స్ స్టెంత్ పూర్తిగా కేటాయించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీ వారితో పాటు తపస్ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## నిమజ్జన నీటి విడుదలపై బీజేపీ ధర్నా డ్రామా

### నీటి విడుదలకు సంబంధించిన ఏర్పాట్లు ముందే ప్రారంభమయ్యాయి.
### బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోంది: మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, (సింగిడి):** గణేష్ నిమ జ్జనాల కోసం చింతకుంట కాలువకు నీటి విడుదల అంశంపై బీజేపీ చేపట్టిన ధర్నా ఒక రాజకీయ డ్రామా అని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. చింతకుంట కాలువ వద్ద నిమజ్జన ఏర్పాట్లను సోమవారం రోజున పరిశీ లించిన ఆయన బీజేపీ తీరుపై మండిపడ్డారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లు, నీటి విడుదలపై మంత్రులు, అధికారులు గత వారం రోజులుగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవస రమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాలువలో పూడిక తొలగింపు, దుమ్ము నివారణకు ఏర్పాట్లు, అవసరమైన యంత్రాల తరలింపు వంటి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. ఉదయం 11 గంటలకు ధర్నా నిర్వహిస్తామని ప్రకటించిన బీజేపీ నాయకులు, 11 గంటలకు నీటి విడుదలపై నిర్ణయం జరుగుతుందని తెలిసినప్ప టికీ ముందుగానే ధర్నాకు దిగారని ఆరోపించారు. ధర్నా ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే ప్రభుత్వం నీటి విడుదలకు నిర్ణయం తీసుకుందని బీజేపీ నాయకులు ప్రకటించడం విడ్డూరంగా ఉంద న్నారు. ప్రభుత్వం ముందుగానే చేపట్టిన చర్యలను తమ పోరాటం వల్లే సాధించామని చెప్పుకోవడం సరికాదని నరేందర్ రెడ్డి అన్నారు. ఇటువంటి రాజకీయ డ్రామాలు, తప్పుడు ప్రచారాలు ఇక చెల్లవని బీజేపీ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. కరీంనగర్ అభివృద్ధితో పాటు అన్ని పండుగల నిర్వహణలో ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అన్ని వర్గాల మనోభావాలను గౌరవిస్తూ, ఎవరికీ అసౌకర్యం కలగకుండా నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నామని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మల్లేశం, గుడిపాటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

### జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిని మల్లేశం



**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ తొలి ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీ యుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూ జీ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఎన్టీఆర్ చౌరస్తాలోని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

సాయిని మల్లేశం మాట్లాడుతూ, 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో బలంగా నింపారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవితో పాటు శాసనసభ్యత్వాన్ని సైతం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నాయకుడని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు సంపత్‌రావు, గుర్రాల వెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాసరావు, కరివేద మహిపాల్‌రెడ్డి, ఆడిచర్ల రాజు, గుంజేటి శివ, శీలం శ్రీనివాస్, జీడి మల్లేశం, కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి నీటి విడుదలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ

### చింతకుంట కెనాల్ వద్ద ఆందోళనతోనే, నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది
### బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు



**కరీంనగర్ (సింగిడి):** గణేశ్ నిమజ్జనానికి అవసరమైన నీటిని విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఆరోపిం చారు. సోమవారం కరీంనగర్‌లోని బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని, ఎస్సారెస్పీ, మిడ్‌మానేరు, ఎల్ఎండీ పరిధిలోని కాలువల్లో విగ్రహాల నిమజ్జనానికి సరిపడా నీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం తొలుత మొండిగా వ్యవహరించిందని అన్నారు. ఈ సమస్యను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చింతకుంట కెనాల్ వద్ద నిర్వహించిన ఆందోళనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గణేశ్ మండపాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని చెప్పారు. ఆందోళన అనంతరం ఎస్సారెస్పీ నుంచి కాలువకు నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇది ప్రజల విజయం అని పేర్కొన్నారు. హిందూ పండుగల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ప్రవీణ్‌రావు ఆరోపించారు. ఇతర మతాల పండుగలకు ప్రభుత్వం నిధులు కేటాయించినప్పుడు తాము ఎప్పుడూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని, గణేశ్ నిమజ్జనానికి అవసరమైన నీటిని విడుదల చేయడంలో మాత్రం నిర్లక్ష్యం ఎందుకు చూపిందని ప్రశ్నించారు.

**కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం...**

నీటి విడుదల విషయంలో ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన రాజకీయ వ్యాఖ్య లను ప్రవీణ్‌రావు తీవ్రంగా ఖండించారు. నీటి విడుదలపై ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చాయా, నీటిపారుదల శాఖ మంత్రి ప్రకటించారా అనే విషయాలను స్పష్టం చేయకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. గణేశ్ నిమజ్జనం విషయంలో రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన కోరారు. సమావేశంలో కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, మేకల వెంకటేష్, ఎన్నం ప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేడ్ల ప్రవీణ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు, నక్క ప్రమోద్, రవి గోపాల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
22-9-2026

మారెళ్లపాడు ప్రాజెక్టు

# పేటెంట్ బీఆర్ఎస్‌దే

**ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందించాలి**
**మారెళ్లపాడు మిగతా పనులు తక్షణమే చేపట్టాలి**



**అశ్వాపురం, (సింగిడి):** మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో మంజూరైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు. ప్రస్తుతం రూ.25 కోట్లతో లెఫ్ట్ కెనాల్ పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన పనులను తక్షణమే ప్రారంభించి మారెళ్లపాడు రిజర్వాయర్‌కు గోదావరి జలాలను తరలించాలని డిమాండ్ చేశారు. అశ్వాపురం తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని చెరువులు, కుంటలను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని కోరారు. బీఆర్ఎస్ పోరాటాల ఫలితంగానే లెఫ్ట్ కెనాల్ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టును గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి గోదావరి జలాలను రైతులకు అందించేలా చర్యలు తీసుకుందన్నారు. సీనియర్ నాయకుడు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మారెళ్లపాడు పథకానికి సంబంధిం చిన మిగిలిన పనులను పూర్తి చేసి ఏజెన్సీ ప్రాంతంలోని రైతులకు సైతం సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పనులు ప్రారంభించకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఈదర సత్య నారాయణ, జాలే రామకృష్ణారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, కొల్లు మల్లారెడ్డి, కంచుగట్ల వీరభద్రం, సూదిరెడ్డి గోపిరెడ్డి, వెన్న అశోక్‌కుమార్, గద్దాల రామకృష్ణ, లంకెల రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొండికుంటలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**డ్రైనేజీ పూడికతీత.. నీటి ట్యాంక్ శుభ్రత**



**అశ్వాపురం, (సింగిడి):** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో పలు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో చుంచు వీరయ్య ఇంటి సమీపంలోని డ్రైనేజీ పూడికను తొలగించారు. అలాగే పాత గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద ఉన్న 120 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం. సంధ్యారాణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం

**పేదలకు వైద్య భరోసా.. సీఎంఆర్ఎఫ్ చెక్కులు**



**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.6.40 లక్షల విలువైన చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్‌బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, సర్పంచులు మచ్చ నరసింహారావు, కుంజ జాను, ఉసా అనిల్, వేములపల్లి రమేష్, కాకా రాములు, తూము వీర రాఘవులు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్, జనరల్ సెక్రటరీ కంటెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు పాదయాత్ర

**మన వాటా మనం సాధించుకుందాం: జేఏసీ**



**గద్వాల ప్రతినిధి, (సింగిడి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి అలంపూర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న పాదయాత్ర నిర్వహించనున్నట్లు చైర్మన్ వై. రామ్మోహన్ తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో దుందుభి నది ఒడ్డున ఉన్న ఉల్పార నుంచి కల్వకుర్తి వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పీఆర్ఎల్ఐ నీటిని నల్గొండకు తరలించే డిండి లిఫ్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. చంద్రసాగర్, అమ్రాబాద్, జూరాల, గట్టు, శేర్పల్లి వద్ద లిఫ్ట్ పథకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 72 ప్రకారం తంగడి లిఫ్ట్ పథకాలను అమలు చేయాలని కోరారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్డీఎస్ కాలువకు సాగునీరు అందించాలని అన్నారు. 99, 100 ప్యాకేజీల పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల నుంచి ఉండవల్లి, మనోపాడు, అలంపూర్ మండలాలకు నీరు విడుదల చేయాలని కోరారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు రైతులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా 75 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు..!

**దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం..: బీఆర్ఎస్ జిల్లా నాయకులు సోయం వీరభద్రం..**







**దమ్మపేట, (సింగిడి):** ప్రతి స్త్రీకి మాతృత్వం అనేది ఒక అపురూపమైన అనుభూతి అని, గర్భిణీ మహిళలు తమ ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం, పోషకాహారం అలవర్చుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 75 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంత వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సోయం వీరభద్రం గర్భిణీలకు సీమంతం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దమ్మపేట మండలంలోని నిరుపేద గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారికి ఈ విధంగా సామూహిక సీమంతాలు చేయడం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుల గొప్ప సంకల్పానికి నిదర్శనమని, వారి సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం అనంతరం మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ యువత ఆహ్వానం మేరకు సోయం వీరభద్రం వినాయక మండపాన్ని సందర్శించారు. అక్కడ కొలువుదీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ యువత సోయం వీరభద్రంను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ రకార్యక్రమాల్లో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్, చిన్న అరుణాచల శివాలయం వ్యవస్థాపకులు గురూజీ శివనాగరాజు స్వామి, అరుణనంద స్వామి, అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి-రాంబాబు, ప్రముఖ వైద్యురాలు మౌనిక, దమ్మపేట మండల మాజీ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్‌చార్జ్ గిద్దా కొండయ్య, చేపా నాగు, తాటి రవికుమార్, సరియం విజయ్ కుమార్, మోడియం శ్రీను, అశ్వారావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే వీరస్వామి, లింగాలపల్లి గ్రామ యువతీ యువకులు, ఆశా వర్కర్లు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతిలోనే నిమజ్జనం జరగాలి: విజయమారుతి శర్మ సిద్ధాంతి



**దమ్మపేట, (సింగిడి):** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే నిమజ్జన వేడుకలు హిందూ సంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా సాగాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త విజయమారుతి శర్మ సిద్ధాంతి పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో నిమజ్జన ఉత్సవాల్లో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భక్తిభావంతో సాగాల్సిన శోభాయాత్రలను కొందరు విపరీతమైన డీజే చప్పుళ్లు, అసభ్యకరమైన నృత్యాలతో అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని సంప్రదాయ పద్ధతిలో, చెక్కటి భజనలు, సన్నాయి వాయిద్యాలు, వీరంగం వంటి జానపద కళారూపాలతో నిర్వహించడం ఎంతో శ్రేయస్కరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వేదస్వస్తి, వేదమంత్రాల ఘోషతో నిమజ్జనం జరిపితే భక్తులకు పరమానందం సిద్ధిస్తుందని, ఈ విధంగా సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే నిర్వాహకులకు తనతో పాటు మరో 11 మంది వేద పండితులతో కలిసి ఉచితంగా వేదపారాయణం చేయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఉత్సవాల రోజున శాంతిభద్రతలను కాపాడుతూ, చేతిలో లాఠీ కూడా పట్టుకోకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించే పోలీసులను రెచ్చగొట్టేలా, ఇబ్బంది పెట్టేలా కొందరు నిర్వాహకులు, యువకులు వివిధ భంగిమలతో వెట్టి చేష్టలు చేయడం తగదన్నారు. భారీ డీజే శబ్దాల కంటే సాధారణ సౌండ్ సిస్టమ్స్ వాడుతూ, సంస్కృతిని కాపాడుకుంటూ భక్తి శ్రద్ధలతో నిమజ్జనం సాగించాలని, ఉత్సవ నిర్వాహకులు ఈ దిశగా పునరాలోచించాలని విజయమారుతి శర్మ సిద్ధాంతి కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అర్హులైన ప్రతి ఒక్కరికీ**
**సంక్షేమ పథకాలు అందేలా కృషి**
**మంత్రి పొంగులేటి క్యాంపు**
**కార్యాలయ ఇన్‌చార్జి దయాకర్‌రెడ్డి**



**తల్లాడ, (సింగిడి):** తల్లాడ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి, అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట్ నారాయణరెడ్డి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల్లో పండుగ వాతావరణం.. పేదలకు అండగా ఫౌండేషన్ల సాయం

**15 రోజులకు సరిపడా ఉచిత సరుకులు, విద్యా కిట్ల అందజేత... దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో వెల్లివిరిసిన దాతృత్వం**









**దమ్మపేట, (సింగిడి):** దమ్మపేట, అశ్వారావుపేట మండలాల పరిధిలోని మారుమూల గిరిజన తండాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ఎస్ ఎ పి గ్లోబల్ ఫౌండేషన్, స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా అండగా నిలిచాయి. సోమవారం ఇరు సంస్థల ఆధ్వర్యంలో రేగుల చెరువు, గొట్టంతోగు ట్రైబల్ హామ్లెట్, రెడ్డిగూడెం తోగు, రోటమెట్ట, చీపురు చేలక, కుర్మలతోగు, అల్లిగూడెం, తొగ్గూడెం, పెద్దమిద్ది గ్రామాల్లోని 445 గిరిజన కుటుంబా లకు 15 రోజులకు సరిపడా ఉచిత నిత్యవసర సరుకులు, షెల్టర్ మరియు విద్యా కిట్లను విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే గిరిజనులకు నిత్యవసర సరుకులతో పాటు వర్షాకాలంలో గుడిసెలు లీక్ అవ్వకుండా ఉండేందుకు రెండు టార్పాలిన్ పట్టాలు, దోమతెరలు, సోలార్ లైట్లను పంపిణీ చేశారు. అలాగే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు, స్వెట్టర్లు, టోపీలు, హైజెనిక్ కిట్లతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రిని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**చిట్టడవిని సైతం లెక్కచేయకుండా సేవలు: కోడి సుధామనుడు**

స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీ కోడి సుధామనుడు మాట్లాడుతూ.. గత కోవిడ్ సమయం నుండి ఈ ప్రాంత పేద గిరిజనులకు ప్రతి ఏటా వేసవి, వర్ష కాలాల్లో నిరంతరాయంగా సహాయం అందిస్తూ వస్తున్నామని తెలిపారు. చిట్టడవి అని కూడా చూడకుండా, ఎంతో వ్యయప్రయాసలకోర్చి ప్రతి గిరిజన కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుసుకుని ఈ సాయాన్ని అందించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పేదల ఆకలి తీర్చడం, వారి ఆరోగ్యాన్ని కాపాడటం మరియు విద్యార్థుల చదువును ప్రోత్సహించడమే తమకు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ టి. సైలస్ పాల్ మాట్లాడుతూ.. ఎంతో దూరమైన హైదరాబాద్ నగరం నుండి ప్రతిసంవత్సరం రెండు మూడు సార్లు ఈ మారుమూల ప్రాంత ప్రజల వద్దకు వచ్చి ఈ విధంగా సహాయం చేయడం తమకు ఎంతో తృప్తిని, సంతోషాన్ని ఇస్తోందని వివరించారు. ఈ దిశలోనే స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు (ఎలీషా) మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామాల్లో ఈ విధమైన సేవా కార్యక్రమం ఇంత గొప్పగా జరగడం ఒక పండుగలాగా అనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. సహాయం అందుకున్న పేద ప్రజల తరపున సంస్థ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత గిరిజనుల కష్టాలు పూర్తిగా తీరాలంటే మరిన్ని బోరుబావులు, పక్కా నివాసాలు, సరైన రోడ్ల సౌకర్యం కల్పించేందుకు కూడా సంస్థలు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కెవిన్, ప్రవీణ్ స్థానిక గిరిజన ప్రముఖులు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో కొంపల్లి పాఠశాల ఘన విజయం

**32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక**



**మునుగోడు, (సింగిడి):** మునుగోడు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి సుమారు 50 పాఠశాలలు పాల్గొన్న ఈ క్రీడా పోటీలలో అత్యధికంగా 32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం గొప్ప విశేషమని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన వివిధ క్రీడా పోటీలలో కొంపల్లి పాఠశాల విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు (ఫిజికల్ డైరెక్టర్) కున్రెడ్డి సుధాకర్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఐదు మండలాల నుంచి 50 పాఠశాలలు పాల్గొన్న పోటీలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలగా కొంపల్లి పాఠశాల రికార్డు సృష్టించడం పాఠశాలకే కాకుండా గ్రామానికి గర్వకారణమని విద్యార్థుల శ్రమ వారికి ఆటల్లో ఇచ్చిన తర్ఫీదు వల్లే ఈ ఫలితం సాధ్యమైదని వారు అన్నారు. ఈ సందర్భంగా, పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జాల బాలరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు చక్కని తర్ఫీదు ను ఇచ్చి మునుగోడు నియోజకవర్గ స్థాయిలో 32 మంది విద్యార్దులు ఎంపిక కావడం పట్ల వారి వెనుక ఉండి మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా చేసిన ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డిని ముందుగా అభినందించారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఇదే స్ఫూర్తితో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి, వారి భవిష్యత్ క్రీడా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, విజయలక్ష్మి, గేర నర్సింహ, అఫీజా బేగం, సుధాకర్ రెడ్డి, స్వాతి శరత్ కుమార్, కోటయ్య, రేణుక, వెంకన్న, ధనలక్ష్మి మరియు శైలజ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## డీజేల హోరు.. వర్గాల మధ్య వాగ్వాదం!

**పోలీసుల హెచ్చరికలు బేఖాతర్.. విగ్రహాల తరలింపులో ఉద్రిక్తత**

**అప్రమత్తమైన పోలీసులు.. ఇరువర్గాలకు నచ్చజెప్పి పరిస్థితి అదుపులోకి**



**హుజూర్‌నగర్, (మఠం పల్లి) (సింగిడి):** మఠంపల్లి మండల కేంద్రంలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో డీజేల మోత.. మరోవైపు విగ్రహాల తరలింపు విషయంలో వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించాలని పోలీసులు ముందుగానే హెచ్చరికలు చేసినప్పటికీ, కొందరు యువత డీజేలను వినియోగించడంతో ప్రధాన రహదారులు భారీ శబ్దాలతో మార్మోగాయి. ఇదే సమయంలో విగ్రహాలను తరలించే క్రమంలో ఏర్పడిన వివాదం ఇరువర్గాల మధ్య మాటామాటాకు దారితీసి కొట్టుకోవడం జరిగింది. దీంతో అక్కడున్న ప్రజలు, భక్తుల్లో కొంతసేపు ఆందోళన నెలకొంది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు వెంటనే అప్రమత్తమై అక్కడికి చేరుకున్నారు. హెచ్చరికలు బేఖాతర్.. డీజేల హోరులి నిమజ్జన శోభాయాత్రలో డీజేల వినియోగంపై పోలీసులు సూచనలు చేసినప్పటికీ వాటిని కొందరు పట్టించుకోలేదనే విమర్శలు వినిపించాయి. భారీ శబ్దాలతో డీజేలు కొనసాగడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు పేర్కొన్నారు.

**విగ్రహాల తరలింపులో వాగ్వాదం**

విగ్రహాల తరలింపు సమయంలో ఏర్పడిన వివాదంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం ఉద్రిక్తతకు కారణమైంది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టి, పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం నిమజ్జన శోభాయాత్ర సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టారు.

**శాంతియుతంగా నిమజ్జనం చేయాలి**

వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరగాల్సి ఉండగా, చిన్నచిన్న వివాదాలు ఉద్రిక్తతలకు దారితీయకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని పోలీసులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే చర్యలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. భక్తి పేరుతో నిబంధనలు ఉల్లంఘించడం చిన్న వివాదాలను పెద్ద గొడవలుగా మార్చడం సమాజానికి మంచిది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా

# బుర్ర మహేందర్ యాదవ్



**వలిగొండ, (సింగిడి):** యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా వలిగొండ మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆలేరులో నిర్వహించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా ఆయనను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బుర్ర మహేందర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం తనకు ఉందన్నారు. ప్రస్తుతం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, కోచ్‌లు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నిమజ్జనాల కోసం ఏర్పాటుచేసిన ప్రాంతాలను

## పరిశీలించిన ఎస్పీ అక్షన్ష్ యాదవ్

**చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**



**మునుగోడు, (సింగిడి):** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన, చిన్న కొండూరు గ్రామంలోని బొమ్మల చెరువును చౌటుప్పల్ డి ఎస్పి, పి .మధుసూదన్ రెడ్డి తో కలిసి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ, ఆక్షన్ష్ యాదవ్, సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, అవసరమైన మరమ్మతు పనులు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో, చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ కుమార్, మున్సిపాల్ కమిషనర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆర్ ఎ బి శాఖ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రోత్సవాల్లో మహా అన్నదానం



**మునగాల, (సింగిడి):** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మదర్ థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో సంతోషకర వాతావరణంలో కొనసాగడం అభినందనీయమన్నారు. గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా యూత్ సభ్యులు, గ్రామ సర్పంచ్ రాములమ్మ, మాజీ ఉప సర్పంచ్ పనస నాగేశ్వరరావు, లంజపెల్లి ఆదం, దొంతగాని నాగరాజు, లాజర్, రాయపూడి చెమ్మయ్య, ఎలక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


### పెబ్బేరు యువకుడు గౌతమ్‌కు ఎంబీబీఎస్‌లో సీటు

**వైద్య విద్యలో రాణించి ప్రజలకు సేవలందించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆకాంక్ష**



**పెబ్బేరు (సింగిడి):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని మూడో వార్డుకు చెందిన యువకుడు గౌతమ్ వైద్య విద్యలో ప్రవేశం సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. పెబ్బేరు మూడో వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయుడు, శ్రీదేవి దంపతుల కుమారుడైన గౌతమ్‌కు సిద్దిపేట వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ సందర్భంగా వనపర్తిలోని తన స్వగృహంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గౌతమ్‌ను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్కరించి, మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. వైద్య విద్యను అంకితభావంతో అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సమాజానికి సేవ చేయాలని నిరంజన్‌రెడ్డి ఆకాంక్షించారు. గౌతమ్ సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, పెబ్బేరు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని గౌతమ్ నిరూపించారని పలువురు అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, వెంకట్‌సాగర్, గౌడనాయక్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, ఫజల్, గోపాల్‌నాయక్, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, (సింగిడి):** మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కీర్తి వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వెంకటేశం కుటుంబ సభ్యులను పరామర్శించి 32 వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, నాయకులు బంధారపు లింగస్వామి, మురళీధర్ రెడ్డి, మల్లారెడ్డి, రంజిత్ రెడ్డి, బంధారపు రాములు, రామచంద్రు, శ్యామల అనిల్ రెడ్డి, నవీన్ రెడ్డి, పాండు, కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
22-9-2026

## సాంస్కృతిక వేడుకలో భాగమే ముగ్గుల పోటీలు

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళా మురళీకృష్ణ





**వైరా,(సింగిడి):** పండుగల సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించటం ఆయా సందర్భాలలో నిర్వహించే సాంస్కృతిక వేడుకలలో భాగమేనని వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళా మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. వైరా మున్సిపాలిటీ రెండో వార్డ్‌లో గణేష్ మండపం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రకళ విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు అన్నారు. తెలుగు సంస్కృతిలో సంక్రాంతి ముగ్గులు పోటీలు అతి ముఖ్యమైన,అత్యంత ఆనందాన్ని ఇచ్చే సాంస్కృతిక వేడుకని పేర్కొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వైరా మున్సి పాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమం తో పాటు ఆయా సందర్భాలలో జరిగే ప్రతి వేడుకలో భాగస్వామి అవుతూ మహిళలను ఉత్తేజ పరుస్తున్న చైర్పర్సన్ చంద్రకళను పలువురు మహిళలు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వనమా మణికుమారి, గద్దె నీరజ, రాయల విజయలక్ష్మి, రంగా స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ నగర్ సమస్యలు పరిష్కరించాలి

### వైరా మున్సిపాలిటీ కమిషనర్‌కు సీపీఐ(ఎం) వినతి



**వైరా (సింగిడి)**రాజశేఖర్ నగర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం) నాయకులు గుడిమెట్ల రజిత, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్ డిమాండ్ చేసారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని రాజశేఖర్ నగర్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వ ర్యంలో సోమవారం వైరా మున్సిపాలిటీ కమిషనర్ ఎం.రామచం ద్రరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రహరీ గోడలను కూల్చివేశారని, నేటికి డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదని, డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో పేరుకుపోయిన చెత్త, మురుగు సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. అలాగే పలు ప్రాంతాల్లో వాటర్ పైపుల లీకేజీల కారణంగా తాగునీరు వృథా అవుతున్నందున వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్థంభాలు, విద్యుత్ వైర్లకు చుట్టుకున్న తీగజాతి మొక్కలను వెంటనే తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరారు. రాజశేఖర్ నగర్‌లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కాలనీని సందర్శించి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనం తరం మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్రరావు మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నగర్ ప్రముఖులు చట్టు సత్యనారాయణ, దిద్దు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ఏకలవ్య పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలి - ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం



**గుండాల, (సింగిడి)**గుండాల మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ పోస్టు ఖాళీగా ఉండటంతో పాఠశాల పరిపాలన, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పరిపాలనా వ్యవహారాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమన్వయం లోపిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులపై మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్ల ప్రభావం పడకుండా పాఠశాల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారనే ఆరోపణలపై కూడా సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు సీనియర్, రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఆయన కోరారు. అలాగే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని, దాని నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## దివ్యాంగ సోదరులకు ట్రై సైకిళ్ల అందజేత



**వైరా (సింగిడి)**పుట్టుకతోనే దివ్యాంగులై, పోలియో కారణంగా నడవలేని స్థితిలో ఉన్న ఇద్దరు సోదరులకు మానవతా దృక్పథంతో చేయూత అందింది. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రామ్‌నగర్ తండాకు చెందిన ధరావత్ అశోక్, ధరావత్ లక్ష్మణ్‌లకు రెండు ట్రై సైకిళ్లను అందజేశారు. అశోక్, లక్ష్మణ్ ఇద్దరూ పుట్టుకతోనే దివ్యాంగులు. పోలియో కారణంగా నడవలేని పరిస్థితిలో ఉండటంతో రోజువారీ అవసరాలకు సైతం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. వారి పరిస్థితిని తెలుసుకున్న వైరా నియోజకవర్గ సీపీఎం ఇన్‌చార్జి భూక్య వీరభద్రం, ఈ విషయాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సూచన మేరకు వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు తన తల్లిదండ్రులు కీర్తిశేషులు పుష్పాల జగన్నాథం, పుష్పాల ఇందిరమ్మ జ్ఞాపకార్థం ఇద్దరు సోదరులకు ట్రై సైకిళ్లు అందించాలని నిర్ణయించారు. సోమవారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశోక్, లక్ష్మణ్‌లకు రెండు ట్రై సైకిళ్లను అందజేశారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను కేవలం మాటల్లోనే కాకుండా, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ద్వారా సార్థకం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. ట్రై సైకిళ్లు అందుకున్న సోదరుల ముఖాల్లో కనిపించిన ఆనందం అక్కడున్న వారిని కదిలించింది. ఇకపై కనీస అవసరాల కోసం ఇతరులపై ఆధారపడే పరిస్థితి కొంతవరకు తగ్గుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. తమకు అందించిన సహాయానికి అశోక్, లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సమయంలో చేయూతనందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, పమ్మి అశోక్, రత్నాకర్, కౌన్సిలర్ మోరు శ్రీకాంత్, రాజశేఖర్, సీతారాములు, సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్యా సీతారాములు, కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు బోడ రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ



**వైరా (సింగిడి):** గొల్లపూడి వృద్ధాశ్రమంలో వివిధ కారణాల చేత ఆశ్రయాన్ని పొందుతున్న వృద్ధులకు అవసరమైన దుస్తులను జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు సీత సహకారంతో అందజేసినట్లు లయన్స్ జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నా రు. పలు సందర్భాల్లో విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొల్లా రాంబాబు, కార్యదర్శి కొదుమూరు రవి, డిస్టిక్ చైర్పర్సన్ నూకల ప్రసాదు, మిట్టపల్లి శ్రీమన్నారాయణ ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు, కవిత, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన

### మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారే







**ములకలపల్లి, (సింగిడి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లో సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ ములకలపల్లి మండల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ములకలపల్లి మండలం చాపరాల పల్లి పంచా యతీ పరిధిలో చాపరాల పల్లి నుండి కుమ్మరిపాడు వెళ్లి రహదారిలో 4.63 కోట్లు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించినటు వంటి హై లెవెల్ బ్రిడ్జి, బీటీ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే జారీ ఆదినారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ బ్రిడ్జి నిర్మాణముతో కుమ్మరిపాడు ప్రజలకు ప్రయాణం సులభతరం కానుంది. అనంతరం సీతారామ ప్రాజెక్టు లో భాగమైనటువం టి కమలాపురం పంప్ హౌస్ మోటర్ ను స్విచ్ ఆన్ చేసి నీటిని విడు టదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ రానున్న 20 రోజుల్లో ప్రాజెక్ట్ లైనింగ్, కెనాల్ లైనింగ్ పూర్తి చేసి గోదావరి నీటిని సత్తుపల్లి ట్రంప్ కు విడుదల చేసే కార్యక్రమం జరుగుతుందన్నారు, ఎటువంటి సమస్యలు ఉన్న అధికారులు కలెక్టర్ తో సంప్రదించి సమస్యలు పరిష్కరించుకొని 25 రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా సత్తుపల్లి ట్రంప్ కు గోదావరి నీటిని పంపించాలనేది తన సంకల్పం అన్నారు. భూసేకరణకు సంబంధించి 45 కోట్లను ముఖ్యమంత్రి విడు దల చేయడం జరిగింది అన్నారు ఇంకా అవసరమైతే నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పనులు పూర్తిచేసి ఖరీఫ్ రైతులకు నీటిని అందుబాటులోకి తీసుకురా వాలన్నారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు పడక భూ భూగర్భ జలాలు అడుగంటి పోయిన తరుణంలో రైతులు వేసిన పంట లకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా అందు బాటులోకి తీసుకురావాలన్నారు. హైడల్ పవర్ అందుబా టులో లేకపోవడం ధర్మాలు విద్యుత్తు అవసరానికి సరిపడా లేకపోవడం, ఇండస్ట్రియల్ కు, గృహ అవసరాలకు విద్యుత్ అధికంగా వినియోగం జరుగుతుందన్నారు. అయినప్పటికీ రైతుల పంపు సెట్ కు అవసరమైన విద్యుత్తును అందిస్తున్నమ న్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో వ్యవసాయంలో కానీ, రహదారులు, భవనాలు, ఎడ్యుకేషన్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న అన్నారు.

అలాగే జిల్లా లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ కు స్థల సమీకరణ జరుగుతుం దన్నారు. సుజాతనగర్ కానీ, పెనగడప కానీ, చాపరాల పల్లి కానీ, ఎక్కడ ఎయిర్పోర్ట్ అనుకూలంగా ఉంటుందో కలెక్టర్ అంకిత్ స్థల సమీకరణ చేసి నివేదిక అందించినట్లయితే కేంద్ర విమానయాన శాఖ మంత్రి తో మాట్లాడి ఎయిర్పోర్ట్ ఏర్పా టుకు అనుమతులు తీసుకొస్తాన న్నారు, అలాగే పాండురం గాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ కూడా స్థల సేకరణ చేసినట్లయితే కేంద్ర రైల్వే శాఖ మంత్రి తో మాట్లాడి రైల్వే పనులకు అనుమతులు తీసుకొస్తానన్నారు, ఈ విధంగా మండలాన్ని అలాగే నియోజకవర్గాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీషాపును ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్







**సత్తుపల్లి, (సింగిడి)** సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ దునియా టీ షాపును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన టీ షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో నూతనంగా అడుగు పెడుతున్న యువత, వ్యాపారవేత్తలను ప్రోత్సహిం చడం అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ చాయ్ దునియా టీ షాపు మంచి ఆదరణ పొందాలని, నిర్వాహకులు వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, వార్డు కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో వినాయక మండపాల్లో పూజలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

### పలు గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు.. ఘనంగా సన్మానం

**తల్లాడ, (సింగిడి)**తల్లాడ పట్టణంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం తల్లాడలో పర్యటించిన ఆయన వివిధ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కోడూరు రాము, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్నారు. అలాగే తల్లాడకు చెందిన బొడ్డు రామలక్ష్మణ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం యాస గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంతో పాటు మల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలం దరిపై గణేశుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆకాంక్షించారు.



వినాయక చవితి వేడుకలకు హాజరైన డాక్టర్ మట్టా దయా నంద్ విజయకుమార్‌ను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

### పలు మండపాల్లో ప్రత్యేక పూజలు.. అంబేద్కర్‌నగర్‌లో అన్నదానం ప్రారంభం

**సత్తుపల్లి, (సింగిడి)** సత్తుపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య సోమవారం పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస థియేటర్ రోడ్, బైపాస్ రోడ్, తుమ్మూరు రామారావు వీధి, జూపల్లి కంటి ఆసుపత్రి రోడ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపా లను దర్శించి గణనాథునికి పూజలు చేశారు. అంబేద్కర్‌న గర్‌లో ముత్యాలమ్మ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. భక్తు లతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో



సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ



మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు అంకం రాజు, వల్లభనేని పవన్, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాలు పరిరక్షణ కై ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలి

### మాజీ ఎంపీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మిడియం బాబురావు డిమాండ్




**ములకలపల్లి, (సింగిడి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలోని ఆదివాసీ చట్టాల పరిరక్షణకు ఆదివాసీ లందరూ ఐక్యంగా ఉద్యమించాలని మాజీ ఎంపీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మిడియం బాబురావు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని సుందరయ్య నగర్ గ్రామంలో రాయల్ పంక్షన్ హాల్ నందు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ హక్కులను హరిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ఆదివాసీ యువత ఉన్నత స్థాయి చదువులు చదువుకున్న ఆదివాసీ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిఓ నెంబర్ 3 ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పోడు సాగు దారుల పై ఫారెస్టు అధికారుల దాడులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. మిగిలిన ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ అస్తిత్వ ఉద్యమాలకు ఆదివాసీ సమాజం కదిలి ఐక్య పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఆదివాసీ యువత పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని బయట పెట్టాలని డిమాండ్ చేశారు. జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ పై ఆదివాసీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ లో స్పందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ యువతి శిరీష పై జరిగిన లైంగిక దాడి పాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు ను విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, ఊకె శిరీష కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చెపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, సోయం జోగారావు,గౌరీ నాగేశ్వరరావు, మడివి రమేష్,సోడెం ప్రసాద్, సర్పంచులు వగ్గేల రాధ,గంపా సూజాత, మాజి సర్పంచ్ కుంజా భాస్కర్, కుంజా రాంమూర్తి, కొంద్రు రాఘవయ్య, వర్షా శ్రీరాములు, సున్నం శ్రీదేవి, పపామ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**మునగాల (సింగిడి)**ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చని రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవి నాయక్ అన్నారు. సోమ వారం మండల పరిధిలోని బరాఖత్ గూడెంలో సర్పంచ్ చల్లా గురవయ్యతో కలిసి 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమ న్నారు. నిత్య జీవితంలో యోగా, ప్రకృతి ఆధారిత ఆరోగ్య పద్ధ తులు, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలిని పాటించ డం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అనం తరం గ్రామంలో ఆయుర్వేదంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యురాలు



డాక్టర్ దుర్మిల, ఉపసర్పంచ్ వేనపల్లి శైలజ, రమేష్ బాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జట్టి వీరారెడ్డి, ఉపాధ్యాయులు బోళ్ల ప్రతాపరెడ్డి, వార్డు సభ్యులు రామణమ్మ, రమేష్, కుమ్మరి వెం కన్న, జానీ పాషా, ఆయుర్వేద ఫార్మసిస్ట్ శ్రీదేవి, యోగా ఉపాధ్యా యులు భవాని, ధన్వీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బరాఖత్ గూడెం గ్రామంలోని ఆయుర్వేద వైద్యశాలను రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవి నాయక్ పరిశీలించారు. ప్రజలకు అవసరమైన మందుల వివరాలను డాక్టర్ దుర్మిలను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఆయుర్వేద చికిత్సా విధానంపై అవగాహన కల్పించారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన యువకుడు

### జిల్లా టీజేఏసీ చైర్మన్



**తిరుమలాయపాలెం(సింగిడి)** పేదరకం లో పుట్టి చిన్న వయస్సు లోనే తండ్రినీ కోల్పోయిన బుడిగెం సాయి వరుణ్ వెనకడుగు వేయకుండా అమ్మమ్మ అల్లి యశోద దగ్గర ఉంటూ బాల్య విద్యాభ్యాసం రఘునాథ పాలెం ప్రభుత్వ పాఠశాలలో చదివి అనంతరం ఏన్కూర్ గురుకులంలో సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి 2025-2026 ఎంసెట్ లో 2088 ర్యాంక్ తో వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించారు. విషయం తెలుసుకున్న జేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ సాయి వరుణ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగ్విజయంగా ఎంబీబీఎస్ పూర్తి చేసి నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. గ్రామ పెద్దలు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, మాజీ సర్పంచ్ గౌని మల్లయ్య, య ద్రబోయిన వెంకన్న, కోండ్రు మహేష్ సాయి వరుణ్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్మోస్ట్ నల్లవన్' షూటింగ్ అప్డేట్ ఇచ్చిన దుషారా విజయన్

కోలీవుడ్ టాలెంటెడ్ యంగ్ బ్యూటీ దుషారా విజయన్ వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ జోరుమీదున్నారు. ఇటీవల 'జీడి నాయుడు' సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. తాజాగా మరో ఆసక్తికరమైన చిత్రంతో వస్తున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఆల్మోస్ట్ నల్లవన్'. ఈ చిత్రానికి ప్రముఖ నటుడు రాజు జయమోహన్ దర్శకత్వం వహిస్తుండటంతో పాటు ఇందులో ప్రధాన పాత్రలోనూ నటిస్తున్నారు. మరో విశేషం ఏమిటంటే.. టాలెంటెడ్ డైరెక్టర్ హెచ్. వినోద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'ఆస్పైర్ ఉబుంటు ఫిల్మ్స్' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటుడు సత్యరాజ్, ఇమ్మాన్ అన్నాచ్చి, తామరై సెల్వి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన మొదటి షెడ్యూల్ విజయవంతంగా పూర్తి కాగా.. తాజాగా, దుషారా రెండో షెడ్యూల్ అప్డేట్ ఇచ్చారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ తెన్కాశి పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోందని వెల్లడించారు. అంతేకాకుండా షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక ఫొటోలను కూడా ఆమె షేర్ చేయడంతో నెట్టింట వైరల్ అవుతున్నాయి. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రానున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో అప్పుడే మంచి అంచనాలు నెలకొన్నాయి.



మంగళవారం
22-9-2026

## జనవరి 12 విడుదల

### స్పెషల్ ఫొటోలు షేర్ చేసిన టీమ్





హిట్ మిషన్ అనీల్ రావిపూడి డైరెక్షన్‌లో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ బావ-బామ్మర్దులుగా కలిసి నటిస్తున్న సినిమా 'జనవరి 12 విడుదల'. ఈ చిత్రంలో కృతి శెట్టి, కీర్తి సురేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈ రోజు యంగ్ బ్యూటీ కృతి శెట్టి పుట్టినరోజు కావడంతో ఆ స్పెషల్ సెట్‌లో కేట్ కట్ చేశారు టీమ్. ఇందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేసుకుంటూ.. 'జనవరి 12 విడుదల సెట్స్‌లో ఒక ప్రత్యేకమైన రోజు.. కృతి శెట్టి పుట్టినరోజును ఎంతో ప్రేమ, చిరునవ్వులు అండ్ అందమైన క్షణాలతో జరుపుకోవడానికి చిత్ర బృందం అంతా ఒకచోట చేరింది. ఇది మాకెంతో సంతోషంగా ఉంది. 2027 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది' అంటూ కొన్ని స్పెషల్ ఫొటోలను పంచుకున్నారు టీమ్. కాగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ భారీ చిత్రానికి జీ స్టూడియోస్, సురేష్ ప్రొడక్షన్స్ సమర్పిస్తున్నాయి. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు.

# Dushara Vijayan

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737